

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

శనివారం 23 ఆగష్టు 2025 పేజీలు 8


### ఆత్మకూరులో ఆ రైస్ మిల్లర్ పై సివిల్ సప్లై అధికారులకు..

# ఎందుకు అంత ప్రేమ?



- నాణ్యతలేని ఆంధ్ర రీసైక్లింగ్ రేషన్ బియ్యం తెలంగాణ సివిల్ సప్లై శాఖకు ఇచ్చి.. ప్రభుత్వ వరి ధాన్యాన్ని అమ్మేసిన ఘనుడు..! ..
- గతంలో పిడిఎస్ కేసు నమోదైన మారని వ్యవహారం
- వరి ధాన్యమే లేకుంటే బియ్యం ఎక్కడినుండి వచ్చినట్లు..?
- ప్రభుత్వం ఇచ్చిన 40 కేజీల బస్తాల వడ్లను 60 కేజీల బస్తాల్లోకి పల్టాయించి రైచూర్ లో విక్రయం..
- విజిలెన్స్ అధికారులు... గోదాముల్లో సంబంధిత రైస్ మిల్లు యజమాని వచ్చిన బియ్యాన్ని.. మిల్లు కరెంటు బిల్లు. వరి ధాన్యం నీలువలపై విచారణ చేస్తే బాగోతం బట్ట బయలు..
- 50 వేల బస్తాల వడ్లకు గాను.. మిల్లులో ఉన్నవి 10 వేల బస్తాలే..?

**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లా ఆత్మకూరు మండల కేంద్రంలోని ఒక రైస్ మిల్లు యజమానిపై జిల్లా సివిల్‌సప్లై అధికారులు అమిత మైన ప్రేమను కురిపిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. జిల్లా సివిల్ సప్లైశాఖ ఎన్ఫోర్స్మెంట్ విభాగంలో అధికారులు ఆయన వంత పాడుతున్నట్లు తెలుస్తుంది. ఆంధ్రప్రదేశ్‌లోని



నాణ్యతలేని రీసైక్లింగ్ రేషన్ బియ్యాన్ని వనపర్తి జిల్లా సివిల్ సప్లై శాఖకు అంటగట్టి తెలంగాణ ప్రభుత్వం రైస్ మిల్లుకు కేటాయించి ఇచ్చిన 40 కేజీల బస్తాల్లో ఉన్న వరి ధాన్యాన్ని 60 కేజీల బస్తాల్లోకి పల్టాయించి ఇదేచ్ఛగా ఇక్కడి నుండి రాత్రిపగలు అని తేడా లేకుండా రైచూర్‌కు తరలించినట్లు తెలుస్తుంది సివిల్ సప్లై శాఖలో టెక్నికల్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న ఓ వ్యక్తి అండదండలతో నాణ్యత లేని

మిగతా 2లో

## రోగులకు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలి

- జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి
- జడ్చర్ల మండలం గంగాపూర్ పి.హెచ్.సి ని తనిఖీ చేసిన కలెక్టర్
- ఆసుపత్రి నిర్వహణ, అపరిశుభ్రత పట్ల కలెక్టర్ ఆగ్రహం



**మహబూబ్ నగర్,మేజర్ న్యూస్:** పి.హెచ్.సి వైద్యులు, సిబ్బంది ప్రజలకు అందుబాటు లో ఉండి మెరుగైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ జడ్చర్ల మండలం గంగాపూర్‌పిహెచ్.సిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. పి.హెచ్.సి ఆవరణలో వర్షానికి విరిగిపోయిన చెట్టు అలాగే ఉండడం, బయట చెత్తాచెదారం పడి ఉండి చూసి పి.హెచ్.సి లోపల పరిశుభ్రత లేకపోవడం గమనించి కలెక్టర్ సంబధిత వైద్య సిబ్బంది పై ఆగ్రహం వ్యక్తం చేశారు పి.హెచ్.సి.నిర్వహణ బాగా లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు వైద్యులు,సిబ్బంది పని తీరు మెరుగు పరచుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. పి.హెచ్. సి ఆవరణ, గదులు, పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఓ.పి. రిజిస్టర్‌ను పరిశీలించారు. ఇప్పటివరకు ఎంతమంది ఓ.పి.నమోదు అయ్యారు? 64మంది ఓ.పి. నమోదు చేసుకున్నట్లు మెడికల్ ఆఫీసర్ వివరించారు. పి.హెచ్.సికి ఎటువంటి కేసులు వస్తున్నారు అడిగి తెలుసుకున్నారు. జ్వరం,దగ్గు, కోల్డ్,ఒళ్ళు నొప్పులతో వస్తున్నారు అనికలెక్టర్‌కు వివరించారు. డెంగ్యూ కేసుల గురించి కలెక్టర్ ఆరా తీశారు. జులై నెలలో 5 డెంగ్యూ కేసులు నమోదు జరిగినట్లు,ఆగస్టు నెలలో ఎటువంటి కేసులు లేవని తెలిపారు. ఆసుపత్రిలో మందుల గది, ల్యాబ్ రూంను పరిశీలించారు. రక్త పరీక్ష లు కు తీసుకున్న టిహబ్‌కు ఎప్పుడు పంపిస్తారు అని అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం ప్రగతి గురించి పంచాయతీ కార్యదర్శిని వివరాలు అడిగి తెలుసుకున్నారు గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల కింద 64 ఇండ్లు మంజూరు అయినట్లు తెలిపారు. వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్నట్లు తెలిపారు. కలెక్టర్ వెంట ఎం.పి.డి. ఓ విజయ్ కుమార్, మండల అధికారులు ఉన్నారు.

## అవుసలికుంట గ్రామానికి విచ్చేసిన మంత్రి జూపల్లి కృష్ణారావు



**లింగాల, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని అవుసలికుంట గ్రామం లోని మాజీ సింగిల్ విండో అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు రంగినేని శ్రీనివాసరావు ఇంటికి తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి శుక్రవారం విచ్చేశారు. అచ్చంపేట నియోజకవర్గంలోని అమ్రాబాద్ మండల పరిధిలో గల బ్రహ్మగిరి, కృష్ణగిరి గ్రామాలలో టూరిజం పర్యాటక ప్రాంతాల అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమాలకు వెళ్తున్న క్రమంలో అవుసలికుంట గ్రామంలో మాజీ సింగిల్ విండో అధ్యక్షులు రంగినేని శ్రీనివాసరావు స్వాగతం పలికి తన ఇంటికి తీసుకెళ్లారు. అచ్చంపేట నియోజకవర్గంలోని నల్లమల అడవి ప్రాంతంలో పర్యాటక రంగ అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నదని తెలిపారు. పర్యాటకులను ఆకర్షించే విధంగా నల్లమల ప్రాంతాన్ని టూరిజం హబ్బుగా చేస్తూ బ్రహ్మగిరి, కృష్ణగిరి పర్యాటక ప్రాంతాలలో పలు అభివృద్ధి పనులను చేపట్టినట్లు అందులో భాగంగా వెళుతున్నట్లు మంత్రి జూపల్లి కృష్ణారావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో అధ్యక్షులు రంగినేని శ్రీనివాసరావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగేశ్వరరావు వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాఠశాలల పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి

### - జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** పాఠశాలల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. శుక్రవారం ఊట్కూరు మండలం పెద్ద జట్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆమె ఆకస్మికం గా తనిఖీ చేశారు. పాఠశాల పక్కనే ఒక చిన్న రేకుల షెడ్ లో మధ్యాహ్న భోజనానికి వంట వండుతుండటం చూసి అసహనం వ్యక్తం చేశారు. వంట గది అపరిశుభ్రంగా ఉండటంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. పాఠశాలలో దాదాపు 300 మంది విద్యార్థులు ఉన్నారని వారికి ఇంత చిన్న షెడ్డులో అపరిశుభ్రత మధ్య వంట వండటం ఏమిటని పాఠశాల హెచ్ ఎంను నిలదీశారు. వెంటనే వంట గది తో పాటు పాఠశాల ఆవరణ ను శుభ్రం చేయిం చాలని సూచించారు. మెనూ ప్రకారం భోజనం అందించడం లేదని తెలుసుకున్న కలెక్టర్ ఏజెన్సీ నిర్వాహకులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రోజూ తప్పనిసరిగా మెను ప్రకారమే మధ్యాహ్నభోజనం వండి విద్యార్థులకు అందించాలన్నారు. అయితే పాఠశాల ముందు భాగం, వంట గది స్థలం ప్రైవేటు వ్యక్తులకు చెందినదని, వివాదంలో ఉందని హెచ్ ఎం కలెక్టర్ దృష్టికి తీసుకు రాగా, అక్కడే ఉన్న గ్రామ పెద్ద ఒకరు ఆ స్థలాన్ని సదరు స్థల యజమాని పాఠశాలకు ఇచ్చేందుకు అనుకూలంగా ఉన్నారని కలెక్టర్‌కు తెలప డంతో ఆ సర్వే నంబర్ వివరాలను ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. మధ్యాహ్న భోజనంఎలా ఉంటుందని అడిగి తెలుసు కున్నారు. భోజనానికి ముం దు అందరూ చేతులు శుభ్రం చేసుకోవాలని సూచించారు. వర్షా కాల సీజన్ కావడంతో అంటువ్యాధులు, జ్వరాలు వచ్చే అవకాశం ఉందని, వ్యక్తిగత పరిశుభ్రత పాటిం చాలన్నారు. తర్వాత పదో తరగతి గదిలోకి వెళ్ళి విద్యార్థులతో మాట్లాడుతూ ఎఫ్ ఏ - 1 పరీక్ష ఎలా రాశారని, ఏ సబ్జెక్ట్ హార్డ్ గా ఉందని విద్యా ర్థు లను అడిగారు. ఎక్కువ శాతం విద్యార్థులు ఇంగ్లీష్ సబ్జెక్ట్ హార్డ్ గా ఉందని తెల పడంతో స్పందించిన కలెక్టర్ ఇప్పటి నుంచి ఇంగ్లీష్ క్లాస్ లో మెరుగైన బోధన జరిగేలా చర్యలు తీసుకోవాలని హెచ్‌ఎంను ఆదేశించారు. గతే డాదిపదోతరగతి ఫలితాలు, పాఠశాలలో మొదటి ర్యాంకు ఎవరికి వచ్చిందని కలెక్టర్ ప్రశ్నించగా 560 మార్కులతో శిరీషా అనే అమ్మాయి పాఠశాల ఫస్ట్‌గానే కాకుండా మం డల టాపర్‌గా, జిల్లాస్థాయిలో రెండోస్థానంలో నిలిచిం దని ఉపాధ్యాయులు తెలి పారు. శిరీషా మాదిరిగానే ఈ సారి పదో తరగతి పరీక్షల కోసం అందరూ కష్టపడి చదవాలని, పండగలు ఉన్నా యని ఎక్కువ రోజులు పాఠ శాలకు సెలవు పెట్టవద్దని కలెక్టర్ విద్యార్థులకు సూచిం చారు. వచ్చే నెల నుంచి పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తారని, ఆ తరగతులకు అందరూ తప్పక హాజరు కావాలన్నారు. గతేడాది సాధించిన వంద శాతం ఫలితాలను ఈ సారి కూడా సాధించాలని కలెక్టర్ సూచించారు.

సూర్య
www.suryaa.com
శనివారం
23 ఆగష్టు 2025

## పనుల జాతర కార్యక్రమంలోభాగంగా కార్మికులను సన్మానించిన ఆర్ఐ శ్రీనివాస్ ముదిరాజ్



**ధన్వాడ మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పనులు జాతర కార్యక్రమాన్ని చేపట్టిందని ఆర్ ఐ గోనెల శ్రీనివాస్ ముదిరాజ్ తెలిపారు. కంసాన్పల్లి గ్రామంలోని పారిశుద్ధ కార్మికులకు వాళ్ల పనులను ప్రోత్సహిస్తూ శాలువలతో సన్మానం చేశారు. ఇట్టి కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి లక్ష్మి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక పాఠశాల అదనపు గదుల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి



**కొత్తకోట రూరల్ మేజర్ న్యూస్:** కొత్తకోట మండలం నాటవెల్లి గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల అదనపు గదుల నిర్మాణానికి రూ.25 లక్షలతో చేపట్టిన అదనపు తరగతి గదుల నిర్మాణ పనులకు దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన పాఠశాలల అభివృద్ధికి కృషి చేస్తున్నామని, ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనలో భాగంగా అదనపు తరగతి గదులను నిర్మిస్తున్నామని, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తామన్నారు. తరగతి గదుల నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని, నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని సూచించారు.అదేవిధంగా విద్యార్థులు ఏకాగ్రతతో నిశ్చింతగా చదువులు కొనసాగించేందుకు అవసరమైన, ఆహ్లాదకర వాతావారణాన్ని కల్పిస్తున్నట్లు తెలిపారు.విద్యార్థుల తల్లిదండ్రులు సంతోషాన్ని వ్యక్తం చేస్తూ దేవరకద్ర ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం మాజీ ఉపసర్పంచ్ చంద్రకళ భర్త, గొల్ల కాపరుల సంఘం గ్రామ అధ్యక్షులు గొల్ల రాములు,మరియు బాలయ్యాలకు కాంగ్రెస్ పార్టీ కండువాకప్పి సాధారణంగా ఆహ్వానించినా దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ పల్లెపాకు ప్రశాంత్, మండల అధ్యక్షులు బీచ్పల్లి యాదవ్, శేఖర్ రెడ్డి, కృష్ణారెడ్డి, కొత్తకోట మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎందుకు అంతప్రేమ?

(మొదటిపేజీ తరువాయి)

బియ్యాన్ని గోదాములకు పంపించి అక్కడటిఎ సహకారంతో రీసైక్లింగ్ రేషన్ బియ్యాన్ని పాస్ చేయించాడని తెలుస్తుంది. గతంలో సంబంధిత రైస్ మిల్లు పై పిడిఎస్ కేసు నమోదు అయినప్పటికీ అక్రమ దందా వ్యవహారంలో మార్పు రావడం లేదు.. ఈ ఏడాది సివిల్ సప్లై శాఖ నుండి దాదాపు 50 వేల బస్తాల వడ్లను ప్రభుత్వం అప్పగించగా ఇప్పటివరకు దాదాపుగా 25 ఏసీకె ల బియ్యాన్ని జిల్లాలోని అన్నారం గోదాంతో పాటు ఇతర గోదాములకు పంపించినట్టు తెలుస్తుంది. మిగతా 25 వేల బస్తాల వడ్లు రైస్ మిల్లులో ఉండాలి కానీ అలాంటి పరిస్థితి క్షేత్రస్థాయిలో లేదు.. జిల్లాలో ఒకే ఒక ఎన్ఫోర్స్మెంట్ డిప్యూటీ తాసిల్దార్ ఉండటంతో ఎన్ఫోర్స్మెంట్ వింగ్ పనితీరు ప్రశ్నార్థకంగా మారింది. రాష్ట్ర విజిలెన్స్ అధికారులు సంబంధిత రైస్ మిల్లు యజమాని గోదాముల్లో ఆయన ఇచ్చిన బియ్యం నాణ్యతను మరోసారి టెస్ట్ చేయడంతో పాటు సంబంధిత రైస్ మిల్లుకు ఈ సీజన్లో వచ్చిన కరెంటు బిల్లు మరియు క్షేత్రస్థాయిలో మిగిలి ఉన్న వరి బస్తాల పై సమగ్రంగా విచారణ జరిపితే బాగోతం అంతా బయటికి వచ్చే అవకాశం ఉంది. సంబంధిత రైస్ మిల్లుపై వస్తున్న ఆరోపణలతో పాటు సివిల్ సప్లై శాఖ అధికారులపై వినిపిస్తున్న ఆరోపణల పై వివరణ కోరెందుకు డిఎస్ఓను ఫోన్ లోసంప్రదించగా తానుజెసిమీటింగ్లో ఉన్నానని బదులిచ్చాడు.

## పల్లెల్లో అభివృద్ధి పనుల జాతర

**మహమ్మదాబాద్ మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పనుల జాతర కార్యక్రమంలో భాగంగా మహమ్మదాబాద్ మండల పరిధిలోని షేక్ పల్లి గ్రామంలో నూతన గ్రామపంచాయతీ భవనానికి శంకుస్థాపన చేసిన పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి. అలాగే మండల మహిళా సంఘాల సభ్యులకు ఏపీఎం సునీత కు 6 కోట్ల79లక్షల50 వేల విలువైన చెక్కుపంపిణీ చేశారు.అలాగే మండల పరిధిలోని గాదిర్యాల్ ఆయా గ్రామంలో నూతనంగా నిర్మించిన పశువుల షెడ్డును ప్రారంభించారు.గాదిర్యాల్ గ్రామ పారిశుద్ధ్య కార్మికులను శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షుడు కెఏం.నారాయణ, ఎమ్మార్వో విద్యాసాగర్ రెడ్డి, మాజీ ఎంపీపీ శాంతిరంగ్య, వైస్ ఎంపీపీ రాధా రెడ్డి, మోతిమ్,బిసి సంఘం అధ్యక్షుడు వేణుగౌడ్ ఫీల్డ్అసిస్టెంట్ లక్ష్మీకాంత్ రెడ్డి,పంచాయతీ కార్యదర్శి హాజీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

# రాజా బహదూర్ వెంకటరామిరెడ్డి ఆశయాలు కొనసాగిస్తాం

### - ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి








**పాలమూరు మేజర్ న్యూస్:** రాజా బహదూర్ వెంకటరామిరెడ్డి ఆశయాలు కొనసాగిస్తామని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. పాలమూరు రెడ్డి సేవా సమితి ఆధ్వర్యంలో రాజా బహదూర్ వెంకటరామిరెడ్డి 156వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయననగరంలోని పద్మావతి కాలనీగ్రీన్ బెల్ట్లోఉన్న రాజా బహదూర్ వెంకటరామిరెడ్డివిగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదవిద్యా ర్థులు చదువుకోవడానికి హైదరాబాద్లో కులమతాలకు అతీతంగా హాస్టల్ నిర్మించి పేద విద్యార్థులకు విద్యను అందుబాటులోకి తెచ్చా రని, మహిళల చదువుకు 100 సంవత్సరాల క్రితమే రెడ్డి మహిళా కళాశాలను ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. వారి ప్రేరణతో మహబూబ్నగర్లో నిర్మించిన రెడ్డి హాస్టల్లో ఐఐఐటి కళాశాలకు తాత్కాలిక భవనంగా ఏర్పాటు చేశామన్నారు. ఆయన్ను స్ఫూర్తిగా తీసుకుని విద్యా నిధికి చేయూతనిచ్చి పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి తోడ్పాటు అందించాలని కోరారు. కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి మిథున్ రెడ్డి, రాజేందర్ రెడ్డి, పాలమూరు రెడ్డి సేవా సంఘం అధ్యక్షులు తూము ఇంద్రసేనారెడ్డి, ప్రధాన కార్యదర్శి వేపూరి రాజేందర్ రెడ్డి, సభ్యులు మల్లు నర్సింహ్మారెడ్డి, రాజేందర్ రెడ్డి, మనోహర్ రెడ్డి, మద్ది యాదిరెడ్డి, మద్ది అనంత రెడ్డి, విఠల్ రెడ్డి, పి.రఘురామి రెడ్డి, సరస్వతి, స్వరూప, శోభ, వనజ పాల్గొన్నారు. స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ప్రారంభం: మహబూబ్ నగర్నగరంలోని ఎన్టీఆర్ డిగ్రీకళాశాలలో దేశ్పాండే ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఎమ్మెల్యే ఎన్నం శ్రీనివాసరెడ్డి శుక్రవారం ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. విద్యార్థులకు అందుబాటులోకి తేవడానికి తాను, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని ఒప్పించి, పైలెట్ ప్రాజెక్టుగా ఎన్టీఆర్ మహిళ డిగ్రీ కళాశాలను ఎంపిక చేశామని విద్యార్థులందరూ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. తువ్వ గడ్డ ఫత్తేపూర్ లో అభివృద్ధి పనులు ప్రారంభం : ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ మహబూబ్ నగర్ నియోజకవర్గంలోని ఎంజీఎన్ఆంఇజి ఎస్ నిధులతో తువ్వగడ్డ ఫత్తేపూర్ గ్రామ పంచాయతీ భవనా లను, ఎస్సి సబ్ ప్లాన్ క్రింద 25 లక్షల రూపాయలతో నిర్మించిన సిసి రోడ్ను శుక్రవారం ప్రారంభించారు. గత ప్రభుత్వం ప్రజాసంక్షేమాన్ని గాలికి వదిలేస్తే తమ ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తుందని, నిండు మనసుతో తమ ప్రభుత్వాన్ని దీవించాలని ఈ సందర్భంగా ప్రజలను కోరారు.

---

## పనుల జాతర కార్యక్రమాన్ని ప్రారంభించిన జాతీయ ఉపాధి హామీ శాఖ అధికారులు

### - 22 జిపిలో రూ : 11 కోట్ల 60 లక్షల 584 విలువగల పనులకు భూమి పూజలు




**పెద్దమందడి మేజర్న్యూస్:** పనుల జాతర పెద్దమందడి మండల పరిషత్ పెద్దమందడి మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం తెలంగాణ పనుల జాతర 2025 లో భాగంగా పంచాయతీరాజ్ మరియు గ్రామీణ అభివృద్ధిశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం మండలం లోని 22 గ్రామాలలో పూర్తి అయిన పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు కొత్త పనులకు భూమి పూజ కార్యక్రమాలు నిర్వహిం చడం జరిగింది. ఇట్టి కార్యక్రమాలు అనంతరం అన్ని గ్రామాలలో గ్రామసభలు నిర్వహించి పనుల జాతర కార్యక్రమంలో చేపట్టబోయే 10 అభివృద్ధి పనుల లో భాగంగా పశువుల షెడ్లు గొర్ల షెడ్లు కోళ్ల షెడ్లు అజోలా పెంపకం వానపాముల ఎరువుల తయారీ నిర్మాణం లాంటి పనుల గురించి వివరించడం జరిగింది గ్రామ సభలో ఉపాధి హామీ పథకంలో ఎక్కువ పని దినాలు చేసిన కూలీలకు మరియు గ్రామ పంచాయతీ వర్కర్లకు సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది మరియు ఉపాధి హామీ పథకంలో ఇప్పటికే మంజూరు అయిన పలు పనుల లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేయడం జరిగింది. ఈరోజు మండలంలోని అన్ని గ్రామాలలో 11,60,584 రూపాయల విలువైన పనులకు భూమి పూజ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇటి కార్యక్రమంలో గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్లు, గ్రామపంచాయతీ సెక్రటరీలు, ఉపాధి హామీ ఏపీవో, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, లబ్ధిదారులు, గ్రామ పెద్దలు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

---

# సాధారణ కాన్పులపై ప్రత్యేక దృష్టి సారించాలి

### - జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె. రవికుమార్



**నాగర్కర్నూల్ రూరల్ మేజర్న్యూస్:** సాధారణ కాన్పులపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్ని వేళలా ప్రజలకు అందుబాటులో ఉండాలని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె. రవికుమార్ అన్నారు. శుక్రవారం జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె. రవికుమార్ ఆకస్మికంగా పెద్దూర్, బొప్పల్లి, అంబటిపల్లి, లింగాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను తనిఖీ చేశారు. ఆయన మాట్లాడుతూ ప్రతిరోజు 9 గంటల నుండి 4 గంటల వరకు ఓ పి సేవలు అందించాలని, ఆసుపత్రి ప్రసవాలపై ప్రత్యేక దృష్టి సారించాలని వైద్యాధికారులకు మరియు ఇతర వైద్య సిబ్బందికి సూచించారు. ప్రతి గర్భవతికి 5వ నెలలోనే ప్రసవ ప్రణాళిక తయారు చేయాలని, మొదటిసారి గర్భం దాల్చిన గర్భవతులందరిని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలోనే సాధారణ కాన్పు చేయాలని వైద్యులకు సూచించారు. హై రిస్క్ గర్భవతులను ప్రాథమిక దశలోనే గుర్తించి తాలూకా, జిల్లా ఆసుపత్రుల లోని ప్రసవించే విధంగా ప్రణాళిక తయారు చేయాలని తెలిపారు. వర్షాల సందర్భంగా రోడ్డు కట్ అయ్యే గ్రామాలలోని గర్భవతులను కాన్పు తేది కంటే పది రోజులు ముందుగా తాలూకా మరియు జిల్లా ఆస్పత్రుల్లో అడ్మిట్ చేయాలని క్షేత్ర సాయి సిబ్బందికి సూచనలు చేశారు. ప్రతి శుక్రవారం నిర్వహించే ఫ్రైడే డ్రై డే ఆక్టివిటీని పరిశీలించారు. ఇంతకు ముందు డెంగ్యూ జ్వరాలు నమోదైన గ్రామాల పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని , క్షేత్ర సహాయ సిబ్బంది ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సిబ్బందికి సూచనలు చేశారు. మందుల నిలువులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ శివకుమార్, డాక్టర్ దశరథ్, డాక్టర్ జయ చంద్రమోహన్, పర్యవేక్షణ సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన గ్రామపంచాయతీ భవనానికి భూమి పూజ చేసిన మార్కెట్ యార్డ్ చైర్మన్



**ఐజ మేజర్‌న్యూస్:** శుక్రవారం రోజున పనుల జాతర 2025 ప్రారంభోత్సవం మరియు కొత్తగా చేపట్టే పనులు కార్యక్రమం అయిజ మండలం ఉప్పల క్యాంపు గ్రామపంచాయతీ నందు భూమి పూజ చేసి పనులు ప్రారంభించిన మార్కెట్ యార్డ్ చైర్మన్ దొడ్డప్ప. అనంతరం మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ప్రజలకు మేలు చేసే ప్రభుత్వం అధికారంలో ఉన్నందున అన్ని కార్యక్రమాలు సాఫీగా వెళ్తున్నాయని లేకపోతే గత ప్రభుత్వం ఏ పని చేసినా కోర్టు కేసులతో పోలీస్ కేసులతో పనులు కాటంకాలు కలిగేవని ప్రస్తుతం అన్ని పనులు సాఫీగా సాగుతున్నాయని ప్రజా ప్రభుత్వం ప్రజలకు ఎప్పటికీ మేలు చేకూరుస్తుందని రేపు రాబోయే ఎన్నికల్లో కూడా ప్రజా ప్రభుత్వాన్ని మీరు గెలిపించుకుంటే ప్రజల్లో ఇంకా సేవ చేయడానికి ప్రజా సేవకులకు అవకాశం కల్పించిన వారు అవుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐజ ఎంపీడీవో వెంకటేశ్వర్లు పంచాయితీ కార్యదర్శి మంజుల టెక్నికల్ అసిస్టెంట్ భారతి ఐజ మండల అధ్యక్షుడు ఆర్డీఎస్ ఏఈ రామదాస్ జయన్న ఐజ టౌన్ ప్రెసిడెంట్ మధు కుమార్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు మద్దిలేటి మాజీ కౌన్సిలర్ గిత్తల దేవరాజు మాజీ సర్పంచ్ భాస్కర్ గౌడ్ లక్ష్మన్న మైనర్ బాబు లాలు గౌడు కర్రెన్న రవీందర్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గౌడ సంఘం మండల అధ్యక్షులుగా తిరుపతయ్య గౌడ్ ఎన్నిక



**వనపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లా కేంద్రంలో గౌడ సంఘం వనపర్తి జిల్లా అధ్యక్షులు పలుస శ్రీనివాస్ గౌడ్ వనపర్తి పట్టణ అధ్యక్షులు వినోద్ గౌడ్ బాలరాజ్ గౌడ్ ఆధ్వర్యంలో వనపర్తి మండల గౌడ సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు. వనపర్తి మండల అధ్యక్షులుగా గుంద్రాతి తిరుపతయ్య గౌడ్ గారిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా కే శరత్ గౌడ్ కె కాశీం గౌడ్. ప్రధాన కార్యదర్శిగా అశోక్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ కె రవీందర్ గౌడ్, యూత్ ప్రెసిడెంట్ గా బాధగోని సురేష్ గౌడ్, కోశాధికారిగా కాటగోని శ్రీనివాస్ గౌడ్,గౌరవాధ్యక్షులు బి శ్రీనివాస్ గౌడ్, ఆర్ రాములు గౌడ్ సలహాదారులు సూర్యం గౌడ్,మండల యూత్ ప్రధాన కార్యదర్శి ఆర్ గంగాధర్ గౌడ్ గార్లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు.

## పనుల జాతరలో భాగంగా పలు శంకుస్థాపనలు చేసిన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



**వనపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** పనుల జాతరలో భాగంగా వనపర్తి మండలం లోని పలు గ్రామాలలో శుక్రవారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించారు. గ్రామాలలోని ప్రజలు ఎమ్మెల్యేకు డప్పు వాయిద్యాలతో స్వాగతం పలికారు. వెంకటాపురం గ్రామంలో అంగన్వాడి భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.అనంతరం అంకూరు గ్రామం వద్ద వనపర్తి రోడ్డుపై నూతన హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. చిమనగుంటపల్లి సమీపంలో నిర్మించిన రెండు హై లెవెల్ బ్రిడ్జిలను ఎమ్మెల్యే ప్రారంభించారు.అనంతరం చిట్యాల గ్రామంలో నూతన అంగన్వాడి భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, వనపర్తి మండల మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి, శంకర్ నాయక్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రవి కిరణ్, మైనార్టీ నాయకులు రహీం, జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారిని ఉమాదేవి, ఆర్డీవో సుబ్రహ్మణ్యం సంబంధిత శాఖ అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ భవనంకు భూమిపూజ చేసిన జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే





**గద్వాలటౌన్ మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పనుల జాతర – 2025 కార్యక్రమంలో భాగంగా గద్వాల మండలం, జిల్లెడబండ తండాలో గ్రామ పంచాయతీ భవన నిర్మాణపు పనులకు జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్,ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద గత సంవత్సరం 13కోట్ల రూపాయలతో గద్వాల నియోజకవర్గంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి పూర్తి చేయడం జరిగిందని ఈ సంవత్సరం కూడా వందరోజుల పని దినాలు కల్పించి కొత్త పనులను చేపట్టనున్నట్లు తెలియజేశారు. గ్రామీణ ప్రాంత ప్రజలు ఉపాధి కోసం వలసలు వెళ్లకుండా జాతీయ ఉపాధి హామీ పథకం క్రింద పని కల్పించనున్నట్లు తెలిపారు. గ్రామంలో 900 మంది ఉన్నారని, గ్రామానికి అవసరమైన సిసి రోడ్లు, మురుగుదొడ్లు, గ్రామపంచాయతీ భవనాలు, అంగన్వాడి కేంద్రాలు, గ్రామానికి అవసరమైన ఇతర మౌలిక వసతులను కల్పించడం జరుగుతుందన్నారు. 20 లక్షల రూపాయలతో గ్రామంలో కొత్తగా గ్రామ పంచాయతీ భవనాలు శంకుస్థాపన చేసుకోవడం జరిగిందని అన్నారు. ఇట్టి భవనాన్ని వచ్చే మార్చి వరకు పూర్తి చేయడం జరుగుతుందన్నారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద గ్రామాలలో మురికి కాలువలు, ఇంకుడు గుంతలు నిర్మించి మురికి నీరు నిలవకుండా చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. గ్రామాలలో పారిశుధ్యం పనులు చేపట్టి దోమలు సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. పనుల జాతరలో భాగంగా జిల్లాలో ఈ సంవత్సరం కొత్తగా 2 వేల కోట్లతో పనులను చేపట్టడం జరుగుతుందన్నారు. ఇందుకు గాను ఇప్పటికే మూడు వేల పనులను గుర్తించడం జరిగిందని, ఈ పనులన్నింటిని మార్చి మా సొంతం వరకు పూర్తి చేయనున్నట్లు తెలిపారు. గ్రామీణ ప్రజలు తమకు పని కావాలంటే సంబంధిత కార్యదర్శిని సంప్రదించాలని. ఉపాధి హామీ పథకం కింద రోజుకు 300 చొప్పున వంద రోజుల పని దినాలను కల్పించడం జరుగుతుందన్నారు. అర్హులైన వారికి కొత్తగా రేషన్ కార్డులు అందించడం జరుగుతుందని, ఎవరు కూడా ఉపాధి కోసం వలసలు వెళ్ళవద్దని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాలలో అన్ని సదుపాయాలు కల్పించి అభివృద్ధి పరచుకోవడం జరుగుతుందన్నారు. అన్ని గ్రామాలలో అవసరమైన సిసి రోడ్లు, మురికి కాలువలు, ఇందిరమ్మ ఇండ్లు తదితర మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వచ్చిన తర్వాత మహిళలకు బస్సులలో ఉచిత ప్రయాణ సదుపాయం కల్పించడం జరిగిందన్నారు. ఈ సంవత్సరం జాతీయ ఉపాధి హామీ పథకం కింద గ్రామాలకు కొత్తగా సిసి రోడ్లు, భూగర్భ జలాలు పెంపొందించే విధంగా ఇంకుడు గుంతలు, అన్ని గ్రామాలకు అవసరమైన పంట పొలాలకు బాటలు, మురుగు కాలువలకు నిర్మించడం జరుగుతుందన్నారు. ఒక ఇంకుడు గుంతకు 7వేల రూపాయలు అందించడం జరుగుతుందని తెలియజేశారు. గ్రామంలో కొత్తగా రేషన్ కార్డులు మంజూరు చేయడం జరిగిందని, ఇంకా రేషన్ కార్డులో అందనివారు దరఖాస్తు చేసుకోవాలని వారికి కొత్త కార్డులు మంజూరు చేసి త్వరలోనే గ్రామానికి రేషన్ డీలర్ ను నియమించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే కలిసి వర్షాకాలంలో మంచి సేవలు అందించిన పారిశుధ్య కార్మికులను సన్మానించారు. గ్రామంలో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకున్న లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. గ్రామపంచాయతీ కార్యాలయ ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగరావు, ఎంపీడీవో ఉమాదేవి, పంచాయతీరాజ్ డిఈ కబీర్ దాస్, ఏఈ బషీర్, గ్రామ కార్యదర్శి కవిత, మహిళా సంఘం అధ్యక్షురాలు జ్యోతి, స్థానిక ప్రజాప్రతినిధులు, మహిళా సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మల్లాపూర్ చెంచుపెంటలో డ్రైడే కార్యక్రమం నిర్వహించిన వైద్య సిబ్బంది



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** జిల్లా కలెక్టర్ మరియు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆదేశాల మేరకు అచ్చంపేట డివిజన్ ఉప మలేరియా అధికారి భీక్ లాల్ మల్లాపూర్ చెంచు పెంట పిహెచ్సి వటువర్లపల్లి దోమల వల్ల వచ్చే వ్యాధులు (మలేరియా, డెంగ్యూ మొదలైనవి) నివారించడానికి ప్రతి శుక్రవారం "డ్రై డే"గా పాటించాలని ఇంటి లోపల, బయట నిలువ నీరు లేకుండా చూసుకోవాలని చెంచుపెంటల్లో నివసిస్తున్న చెంచులకు సూచించారు. ఇంట్లో నిలువ నీరు ఉండకుండా చూసుకోవాలని,. ఇంటిని శుభ్రంగా ఉంచాలని,పాత టైర్లు, కొబ్బరిచిప్పలు, పగిలిన సీసాలు, ప్లాస్టిక్ కప్పులు, టీ కప్పులు తొలగించాలి. వారానికి ఒకసారి నీటి డబ్బాలు, డ్రమ్ములు శుభ్రపరచాలని కూలర్లు, ఫ్రిజ్, ఏసీలలో నీరు నిల్వ కాకుండా పరిశుభ్రంగా ఉంచాలని, కిటికీలు, డోర్లకు దోమల జాలీలు అమర్చుకోవాలని, పరిసరాల్లో నీటి గుంతలు పూడ్చాలి. పెద్ద నీటి నిల్వల్లో ఇంజనాయిల్/ఆయిల్ బాల్స్ వేయాలని. డోర్లు, వాష్‌రూమ్స్ మూలల్లో "హిట్ బ్లాక్" స్ప్రే వాడాలని. పిల్లలు మరియు పెద్దలు ఫుల్ స్లీవ్స్ దుస్తులు ధరించాలని. మస్కిటో రిపెలెంట్లు వాడాలి (కోయిల్స్, లిక్విడ్స్, క్రీములు). గుర్తుంచుకోవాలని సూచించారు. 9 అంశాలపై అప్రమత్తంగా ఉంటే ఎలాంటి రోగాలు రావని తెలియ జేయడం తెలియజేశారు. సీజనల్ వ్యాధి పైన అప్రమత్తంగా ఉండాలని అవగాహన అవగాహన కల్పించడం జరిగిందన్నారు వర్షా లు తగ్గుముఖం పద్దాయని కాబట్టి సీజనల్ వ్యా ధులు వచ్చేఅవకాశాలు ఉన్నాయని దోమలు కుట్టకుండా ఉండాలంటే, దోమలు పుట్టకుండా చేయాలని సూచించడం జరిగిందన్నారు. మొత్తం సర్వే నిర్వహించామని ప్రతిచెంచుపెంటలలో తిరిగి అవగాహన కల్పిస్తున్నామ న్నారున్. ప్రతి గ్రామంలో ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు డ్రైడే చేయాలని సూచించడం జరిగిందన్నారు. గ్రామాలలో దోమల బెడద ఎక్కువగా ఉండటం వలన గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారికి ఫాగింగ్ చేయించమని అన్నారు. ఈ కార్యక్రమంలో పీఎం జన్మన్ వైద్యాధికారి డాక్టర్. మోహన్ పాల్ నాయక్, మరియు ల్యాబ్ టెక్నీషియన్ రాజు, స్టాఫ్‌నర్స్ కావ్య, మరియు పారామెడికల్ ఆంజనేయులు, స్వామి పాల్గొన్నారు.

## పల్లెప్రగతితో ప్రజల జీవనోపాదులు మెరుగు

### - జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి



**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** పల్లెల ప్రగతికి,ప్రజల జీవనోపాదులు మెరుగుపర్చేందుకు పంచాయతీ రాజ్,గ్రామీణాభివృద్ధి శాఖ ద్వారా పల్లెల్లో రెండో విడత 'పనుల జాతర' కార్య క్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తెలిపారు.శుక్రవారం జడ్చర్ల మండలం పోచమ్మ గడ్డ తండా లో పనుల జాతర 2025 లో భాగంగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం ద్వారా వివిధ పనులకు జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి భూమి పూజ చేశారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పంచాయతీరాజ్, గ్రామీణాభి వృద్ధిశాఖ ఆధ్వర్యంలో ఉపాధిహామీ పథకం, స్వచ్ఛ భారత్ మిషన్, పంచాయతీరాజ్ ఇంజినీరింగ్, గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల ద్వారా చేపట్ట బోయే కొత్త పనులను,గత సంవత్సరం చేపట్టి పూర్తి చేసిన పనులను ఏకకాలంలో ప్రారంభించేందుకు ప్రభుత్వం పనుల జాతర-2025 కార్యక్రమానికి శుక్ర వారం శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. ఇందులో భాగంగా గతంలో పూర్తయిన పనులను ప్రారంభిస్తుంది. కొత్త పనులకు భూమిపూజ చేయనుంది.పనుల జాతరలో భాగంగా జడ్చర్ల మండలం పోచమ్మ గడ్డ తండా లో ఓవర్ హెడ్ వాటర్ ట్యాంక్ దగ్గర మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టిన కమ్యూనిటీ సోక్ పిట్ కు, పాప్యా నాయక్, ఇంటి ఆవరణలో ఇంకుడు గుంత కు జిల్లా కలెక్టర్ భూమి చేసి పనులు ప్రారంభించారు. ఉద్యాన మొక్కల ప్లాంటేషన్ లో భాగంగా సీత్యా మహిళా పొలం గట్టు మీద కొబ్బరి మొక్కలు నాటే కార్యక్రమం లో పాల్గొన్నారు. పొలంలో గట్టు మీద 60 కొబ్బరి మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం పారిశుద్ధ్య కార్మికుల లో బెస్ట్ వర్కర్ గా నేనావత్ శంకర్ ను., ఉపాధి హామీ పథకం లో 100 రోజులు పూర్తి చేసుకున్న నేనావత్ గోపాల్‌ను కలెక్టర్ సన్మానించారు. పనులు ప్రారంభం చేయడానికి లబ్ధిదారులు పండ్ల తోటల కింద బాబ్యా నాయక్..మామిడి పండ్ల తోటలు, సీతీ భర్త గోపాల్.. కొబ్బరి మొక్కలు.. ఇంకుడు గుంత సాయి కుమార్ తండ్రి భీవ్య.. లకు కలెక్టర్ వర్క్ ఆర్డర్స్ అందించారు. కార్యక్రమంలో పాల్గొన్న వారి వివరాలు.... ఎంపిడిఓ విజయ కుమార్, ఎంపీఓ సరోజ, డి ఆర్ డి ఏ కార్యాలయం నుండి కార్యక్రమ ప్రత్యేక అధికారి శోభా రాణి, ఏపీఓ విజయ భాస్కర్, ఈసీ కృష్ణయ్య, టిఎ శిరీష, పిఎస్ ఆనందం, ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## అంకూరు చిట్యాల గ్రామాల్లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



**వనపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** పనుల జాతరలో భాగంగా వనపర్తి మండలం లోని పలు గ్రామాలలో శుక్రవారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించారు వెంకటాపురం గ్రామంలో అంగన్వాడి భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు అనంతరం అంకూరు గ్రామం వద్ద వనపర్తి రోడ్డుపై నూతన హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు చిమనగుంటపల్లి సమీపంలో నిర్మించిన రెండు హై లెవెల్ బ్రిడ్జిలను ఎమ్మెల్యే ప్రారంభించారు అనంతరం చిట్యాల గ్రామంలో నూతన అంగన్వాడి భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు ఈ కార్యక్రమంలో వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్,వనపర్తి మండల మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి, శంకర్ నాయక్, మండలాధ్యక్షుడు రవి కిరణ్, మైనార్టీ నాయకులు రహీం, జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారిని ఉమాదేవి, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, సంబంధిత శాఖ అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఐజ బస్తి దవఖానాలో టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం చేపట్టిన వైద్యులు



**ఐజ మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల్ జిల్లా ఐజ పట్టణ పరిధిలో నిన్న కేంద్ర ప్రభుత్వం మరియు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా వివిధ కేటగిరీలలో ప్రజలకు చికిత్సలు నిర్వహించారు. ఈ చికిత్సలలో భాగంగా 60 సంవత్సరాల పైబడిన వారికి మరియు బరువు తక్కువగా ఉన్న వారికి ఎక్కువగా పొగ తాగే వారికి మరియు రోజూ మద్యము త్రాగే వారికి పాత టీబీ వ్యాధిగ్రస్తులకు , అత్యవసర పరిస్థితుల్లో ఉన్న వారికి మరియు రక్త పోటు చక్కర వ్యాధి ఉన్నవారిని గుర్తించి ఆయా పరీక్షలు నిర్వహించారు. పరీక్షల్లో భాగంగా టీబీ పరీక్ష, ఎక్రే పరీక్షలు, టీబీ స్క్రూటం, అధిక రక్తపోటు రక్త పరీక్షలు ఉన్నాయి. ఈ కార్యక్రమం డిఎంహెచ్వో డాక్టర్ ఎస్ కే సిద్దప్ప ఆదేశాల మేరకు డాక్టర్ జి రాజు ప్రోగ్రామ్ ఆఫీసర్ టీబీ వారి ఆధ్వర్యంలో అటహాసంగా జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ కిరణ్ కుమార్, డాక్టర్ విష్ణు మెడికల్ ఆఫీసర్, బస్తి దౌఖాన మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ప్రహర్షిత, ఎం.పి.హెచ్.ఓ ఒబిలేష్, టీబీ ప్రోగ్రాం కోఆర్డినేటర్ సాదిక్, నరేందర్, హెల్త్ సూపర్వైజర్ శ్రీనివాసులు, టీబీ నోడల్ పర్సన్ టీ నర్సింలు, రామాంజనేయులు ల్యాబ్ టెక్నీషియన్లు ఐజ ప్రాథమిక ఆసుపత్రి ఏఎన్ఎంలో ఆశ కార్యకర్తలు ఉన్నారు.

## వ్యవసాయ కార్యదర్శి రఘునందన్ రావుకు రైతుల బాధలు విన్నవించిన ఎమ్మెల్యే విజయుడు

**అల్లంపూర్ మేజర్‌న్యూస్:** అన్నదాతలకు యూరియా కష్టాలు లేకుండా చూడాలని అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు రాష్ట్ర వ్యవసాయ కార్యదర్శి రఘునందన్ రావును హైదరాబాదులోని ఆయన కార్యాలయంలో కలిసి మాట్లాడారు.నియోజకవర్గంతో పాటు, జిల్లాలో యూరియా కొరత వల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారని, సమయానికి యూరియా అందక పంటలు దెబ్బతింటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. యూరియా కోసం అన్ని పనులు వదిలేసి క్యూలో నిలబడాల్సి వస్తుందని,అయినప్పటికీ యూరియా అందడం లేదని ఆయన దృష్టికి తీసుకువచ్చారు.రైతుల కష్టాలను దృష్టిలో ఉంచుకొని రైతులకు సరిపడంతా యూరియాను ఆయా కేంద్రాల వారిగా అందుబాటులో ఉంచాలని విజ్ఞప్తి చేశారు. కురుస్తున్న వర్షాల కారణంగా ఇప్పటికే పలుచోట్ల ఆయా పంటలు దెబ్బతింటున్నాయని, యూరియా కూడా సరైన సమయానికి అందకపోతే అన్నదాతల ఆవేదన మరింతగా పెరుగుతుందని వారి బాధను అర్థం చేసుకొని యూరియా కొరత లేకుండా చూడాలని ఆయన విన్నవించారు.

## రామ్‌రెడ్డిపల్లిలో ఇంకుడు గుంత ఏర్పాటుకు భూమి పూజ



**తెలకపల్లి మేజర్‌న్యూస్:** మండల వ్యాప్తంగా శుక్రవారం గ్రామాల్లో పనుల జాతర సమావేశం నిర్వహించారు. రామ్ రెడ్డి పల్లి, చిన్న ముద్దునూరు, గట్టు రాయపాకుల తదితర గ్రామాల్లో రూ. 6,500 వెచ్చించి ఇంకుడు గుంతల ఏర్పాటుకు భూమి పూజ చేశారు, పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించారు, ఆలేరులో పశువుల పాక ఏర్పాటు చేశారు, ఎంపీడీవో శ్రీనివాసులు, కార్యదర్శిగా ఉమాదేవి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# చిన్న వాగుపై వంతెన పనులు పూర్తికై చర్యలు



**లింగాల, మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన లింగాల నుండి అప్పాయపల్లి వెళ్లె మార్గంలోని చిన్న వాగుపై నిలిచిపోయిన వంతెన నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తయ్యే విధంగా చర్యలు చేపట్టనున్నట్లు మాజీ సింగిల్ విండ్ అధ్యక్షులు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు రంగినేని శ్రీనివాసరావు తెలిపారు. ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ఆదేశాల మేరకు మాజీ సింగిల్ విండో అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు రంగినేని శ్రీనివాసరావు తో కలిసి ఆర్ అండ్ బి డిఈ జలంధర్ తో కలిసి ఆగిపోయిన చిన్న వాగు వంతెన పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా పలు గ్రామాల ప్రజలు మాట్లాడుతూ మండలంలో ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు వల్ల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగిస్తున్నాయన్నారు. ముఖ్యంగా చిన్న వాగు వంతెన పనులు ఆగిపోవడంతో అప్పాయపల్లి, శ్రీరంగాపూర్ ప్రజలు రైతులు ఇబ్బందులు పడుతున్నట్లు వెల్లడించారు. మండలంలోని ఇతర మార్గాల్లో కూడా వాగులపై వంతెనలు లేకపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. రంగినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ఆదేశాల మేరకు అధికారులతో కలిసి చిన్న వాగు వంతెన పనులను పరిశీలించడం జరిగిందన్నారు. వివిధ గ్రామాలకు పెద్ద సమస్యగా మారిన చిన్న వాగు వంతెన పనుల గూర్చి ఎమ్మెల్యే దృష్టికి తీసుకుని వచ్చి పనులు చేపట్టే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అదేవిధంగా మండలంలోని ఇతర మార్గాల్లో వాగులను పరిశీలించి వంతెన ఏర్పాట్లపై నివేదిక రూపొందించి ఉన్నతాధికారులకు సమర్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అచ్చంపేట మార్కెట్ కమిటీ డైరెక్టర్ ముక్తార్,లింగాల పట్టణ అధ్యక్షులు పూజారి వెంకటయ్య, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు శివ,అప్పాయిపల్లి మాజీ సర్పంచ్ రవీందర్ నాయక్, దారారం శ్రీశైలం, రాజల్ యాదవ్, జనార్దన్, చెన్నంపల్లి మాజీ సర్పంచ్ రవీందర్,ఏంపి తండా నిరంజన్, సురేష్, యువజన కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ లక్ష్మణ్ సాగర్ ,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# నిఖార్సయిన కార్యకర్తలే పార్టీకి పట్టుకొమ్మలు

### - పార్టీ అచ్చంపేట నియోజకవర్గ సమన్వయకర్త, నాగర్‌కర్నూల్ మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి



**ఉప్పునుంతల మేజర్‌న్యూస్:** మండలకేంద్రం లోని కొత్త యశోద ఫంక్షన్ హాల్‌లో జరిగిన %దీ=ా% పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన అచ్చంపేట నియోజకవర్గ సమన్వయకర్త, నాగర్‌కర్నూల్ మాజీ ఎమ్మెల్యే శ్రీ మర్రి జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ "నిఖార్సయిన కార్యకర్తలే పార్టీకి పట్టుకొమ్మలు" అని పేర్కొన్నారు .రాష్ట్రంలో రైతులకు యూరియా సరఫరా లోపంపై ఆందోళన వ్యక్తం చేస్తూ, కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటనలలో మునిగిపోయి, పాలన గాలికి వదిలేశారని తీవ్రంగా ఎద్దేవా చేశారు. అచ్చంపేట నియోజకవర్గంలోని ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ 6గ్యారెంటీలు, 420 హామీల మాయాజాలం గురించి ప్రజలకు వివరించాలని కార్యకర్తలను పిలుపునిచ్చారు. రాబోయే రోజుల్లో తెలంగాణ ప్రజలు మళ్లీ కేసీఆర్‌ను ముఖ్యమంత్రిగా కోరుకుంటారని నమ్మకం వ్యక్తం చేశారు. అలాగే, త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో %దీ=ా% అభ్యర్థులను గెలిపించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పోకల మనోహర్, మాజీ మున్సిపల్ చైర్మన్లు తులసీ రాం, ఎడ్ల నర్సింహా గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు కొత్త రవీందర్ రావుతో పాటు కట్టా గోపాల్ రెడ్డి, బాలు నాయక్, శోభన్ రెడ్డి, శంభు భాస్కర్, వెంకటయ్య, మల్లయ్య, కృష్ణయ్య, సవేందర్ సింగ్, సంతోష్ రెడ్డి, లింగమయ్య, ఖాజా, సుల్తాన్, అడ్వకేట్ గుజ్జ సతీష్ రెడ్డి, అశోక్ రెడ్డి, భగవంత్, ఎల్లయ్య యాదవ్, చిన్న జంగయ్య, బాల స్వామి, సోషల్ మీడియా ఇంచార్జి పిల్లి బాలరాజుతో సహా మండలంలోని అన్ని గ్రామాల నాయకులు, కార్యకర్తలు, యువకులు పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టం రాష్ట్ర కమిషనర్లను కలిసిన జోగులాంబ గద్వాల్ జిల్లా ప్రతినిధులు



**జోగులాంబ గద్వాల మేజర్ న్యూస్ :** శుక్రవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాల యంలో కమిషనర్లు వైష్ణవి మెర్ల, పివి శ్రీనివాసరావు, దేశాల భూపాల్ రావులు సమాచార హక్కు చట్టం అమలు తీరుపై సమీక్ష సమావేశం నిర్వహించారు. అంతకు ముందు జిల్లా కలెక్టర్ సంతోష్ మరియు రాష్ట్ర కమిషనర్లకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జోగులాంబ గద్వాల జిల్లా సమాచార హక్కు పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షుడు ఎండి నిషాక్, జిల్లా ఉపాధ్యక్షులు రామ్మోహన్ రెడ్డి అధ్యక్షతన జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ బియం సంతోష్‌ను వారి కార్యాలయం నందు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది ఈ సందర్భంగా కలెక్టర్ స్పందిస్తూ జోగులాంబ గద్వాల జిల్లా నందు సమాచార హక్కు పరిరక్షణ సమితి ఏర్పడడం సంతోషకరం కమిటీకి జిల్లా యంత్రాంగం పక్షాన ఎల్లప్పుడూ మా సపోర్ట్ ఉంటుందని అదేవిధంగా మీ కమిటీ పక్షాన సమాచార హక్కు చట్టంపై ప్రజలకు అవగాహణ కల్పించడం అవసరం ఎంతైనా ఉందని కమిటీ సభ్యులకు సూచించారు. ఇట్టి కార్యక్రమంలో సమాచార హక్కు పరిరక్షణ సమితి జిల్లా ఉపాధ్యక్షులు రామ్మోహన్ రెడ్డి గద్వాల తాలూకా ఇన్చార్జి మేడం రామకృష్ణ, ధరూర్ మండలం అధ్యక్షుడు విష్ణు, తాలూకా ప్రెసిడెంట్ రవి, గట్టు మండలం అధ్యక్షులు ఓంకార్ తదితర మండల అధ్యక్షులు సమాచార హక్కు పరిరక్షణ సమితి సభ్యులు పాల్గొనడం జరిగింది.

# మార్వాడీలు ఏమైనా దేశద్రోహులా

### - బీజేపీ జోగులాంబ గద్వాల జిల్లా మాజీ అధ్యక్షులు ఎస్.రామచంద్రారెడ్డి



**ఐజ మేజర్‌న్యూస్:** బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ .రామచంద్రా రావు పిలుపు మేరకు బీజేపీ పాలమూరు పార్లమెంటు సభ్యురాలు డీకే అరుణమ్మ సూచన మేరకు హైదరాబాద్ కు సెక్రటరీ ముట్టడి వెళతాను సమాచారంతో జిల్లా బిజెపి నాయకులను ముందస్తు అరెస్టు చేసి స్టేషన్ కు తీసుకెళ్లిన ఐజ పోలీస్ లు ఈసందర్భంగా జిల్లా మాజీ అధ్యక్షులు ఎస్.రామచంద్రారెడ్డి మాట్లాడుతూ ఇటీవలి కాలంలో కొన్ని వర్గాలు మార్వాడీ గో బ్యాక్ అంటూ నినాదాలు పెడుతున్నాయి. ఈ నినాదం వెనుక ఉన్న ఉద్దేశం అసలు దేశ సమాజ ప్రయోజనాల కోసం కాదు. ఇది పూర్తిగా దేశం లో ఉన్న సమాజాన్ని కులాల వారీగా విడగొట్టి, మన మధ్య విభేదాలు రేపే కుట్ర మాత్రమే. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి గారిని సూటిగా అడుగుతున్న మీరు ప్రపంచం దేశాలు తిరుగుతూ మా తెలంగాణ లో పెట్టుబడి పెట్టండి అని అడుగుతున్నారు సంతోషం, వాళ్ళు పెట్టుబడి పెట్టి వచ్చిన ఆదాయం వాళ్ళు వాళ్ళ దేశంకు తీసుకెళ్లుతారు కాని మార్వాడి లు ఇక్కడే సంపాదించి ఇక్కడ పన్ను కడుతారు ఇక్కడే కొంటారు. ఈ రాష్ట్ర జిడిపి పెంచుతారు మంచి చెడు కు ఇక్కడే ఉంటారు. కాని ఇన్ని రోజులు మార్వాడి వ్యతిరేకంగా ప్రేరేపిత ఉద్యమం సాగుతున్న మీరు నోరు మెదపకపోవడం దారుణం అని అన్నారు. అదేవిదంగా ఈ మద్య కొందరు ఆర్యవైశ్య లకు, బ్రాహ్మణులు, రెడ్డిస్ మరియు చాలా కులాల పై ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నరు ఇది దేశవ్యతిరేకం కార్యక్రమాలు కావున ముఖ్యమంత్రి తప్పకుండా స్పందించాలి అని అన్నారు. ఒకప్పుడు దళిత , నాయిబ్రాహ్మణ , గొల్ల, చాకలి, వడ్రంగి, దర్జీ, కంసాలి, వడ్డెర, కుమ్మరి, గండ్ల మొదలైన కులాల చేతుల్లో ఉన్న వృత్తులు %-% ఈ రోజుకి తగ్గిపోయాయి. దానికి కారణం మార్వాడీలు కాదు. దానికి కారణం కాలానుగుణ మార్పులు, యంత్రాల విస్తరణ, నాగరీకరణ, ఆధునిక విద్య, ఉద్యోగాల పట్ల ఆకర్షణ అని అన్నారు. తప్పకుండా మార్వాడిల వెంట బీజేపీ ఉంటుంది రోహింగ్యా లను, మరియు దేశం లో ఉంటూ దేశం వ్యతిరేకంగా మాట్లాడేవారిని తప్పకుండా దేశంనుండి బిజెపి తరిమి వేస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో అయిజ పట్టణ , మండల అధ్యక్షులు కంపాటి భగత్ రెడ్డి , గోపాలకృష్ణ, ఎస్సి మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాదన్న, వెంకటేష్ యాదవ్, రాజశేఖర్, లక్ష్మణ్ గౌడ్, బెల్లంకొండ నాగరాజు, లక్ష్మణాచారి, రఘు, రాజశేఖర్, నరసింహులు, వెంకటేష్, అంజి, రాజు, శంకర్, వీరేష్, యు.తిమ్మప్ప పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అభయహస్తం అందజేసిన మాజీ కౌన్సిలర్ విభూతి నారాయణ



**వనపర్తి టౌన్ మేజర్‌న్యూస్:** వనపర్తి జిల్లా కేంద్రం శ్రీనివాసపురం 8 వ వార్డులో మరణించిన మండ్ల కురుమయ్య కుటుంబానికి ఎమ్మెల్యే తోడు మేఘారెడ్డి అభయహస్తం లో భాగంగా ఆర్థిక సాయం5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేసిన మాజీ కౌన్సిలర్ విభూది నారాయణ మరియు కాంగ్రెస్ నాయకులు వనపర్తి పట్టణంలోని శ్రీనివాస్ పూర్ 8 వార్డు మండ్ల కురుమయ్య మరణించడం జరిగింది స్థానిక నాయకులు మాజీ కౌన్సిలర్ విభూది నారాయణ వనపర్తి ఎమ్మెల్యే తూడి మెగారెడ్డికి సమాచారం ఇవ్వగా ఎమ్మెల్యే ఆదేశాల మేరకు నియోజకవర్గ సమన్వయకర్త లక్కాకుల సతీష్ ద్వారా ఆర్థిక సాయం అందజేయడం జరిగింది పోలికల బాలస్వామి గుజ్జుల నరసింహ%శ్రీ% మండ్ల గోపాల్ పసుల సురేష్ బొంగిని శివ పోలికల చంద్రు దేవల్‌రా తిరుమలయ్య పోలికల శేఖర్ నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటామని తెలిపారు.

## అల్లంపూర్‌లో పలుచోట్లా పనుల జాతర కార్యక్రమానికి శంకుస్థాపన



**అల్లంపూర్ మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పనుల జాతర – 2025 కార్యక్రమంలో భాగంగా అల్లంపూర్ నియోజకవర్గంలో పలుచోట్ల, ఎమ్మెల్యే విజయుడు పూజ చేసి పనులు ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా %మీూా% విజయుడు మాట్లాడుతూ పనుల జాతర 2025లో భాగంగా, కోళ్ల షెడ్ల నిర్మాణం, గొర్రెల మేకల షెడ్ల నిర్మాణం, ప్రభుత్వ పాఠశాలలో మరుగుదొడ్లు నిర్మాణం, పశువుల కొట్టాలు, నీటి నిల్వ కుంటల నిర్మాణం, నర్సరీల పెంపకం, కమిటీ హాల్స్, అంతర్గత సీ సీ రోడ్ల నిర్మాణం పనుల జాతర 2025లో భాగంగా పనులు చేసుకోవచ్చని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

## చాకలిపల్లి నుండి ఏదుట్ల రోడ్డును మరమ్మతులు చేపట్టాలి : బిజెపి అధ్యక్షుడు తిరుపతి రెడ్డి





**గోపాలపేట మేజర్ న్యూస్ :** చాకలి పల్లి నుండి ఏదుట్లకు వెళ్లే రోడ్డును మరమ్మతులు చేపట్టాలని మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు తిరుపతిరెడ్డి ఒక ప్రకటనలో కోరారు ఈ రోడ్డు గుంత లుగా మారి అద్వానంగా ఉన్నదని రాకపోకలకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని దాదాపు 20 గ్రామాల ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుందని నాగర్ కర్నూల్ కు వెళ్లాలంటే ఏదుట్ల రేమద్దుల మాస్పల్లి సింగయ పల్లి చెన్నారం చీరకపల్లి ఏదుల పానగల్లు గ్రామాలకు ఈ రోడ్డు సౌకర్యంగా ఉంటుందని కేవలం రెండు కిలోమీటర్ల దూరం ఈ రోడ్డును ఆర్ అండ్ బి రోడ్డుగా మారిస్తే ఎంతో సౌకర్యం ఉంటుందని తెలిపారు ఎమ్మెల్యే మెగా రెడ్డి గ్రామాన్ని సందర్శించి ప్రత్యేక చొరవ తీసుకొని రోడ్డు మర్మతలు చేపట్టాలని కోరారు లేని ఎడల చాకలి పల్లి నుంచి ఏదుట్ల వరకు రెండు గ్రామాల ప్రజలతో పాదయాత్ర చేసి ఎమ్మార్వో కు వినతిపత్రం అందజేయడం జరుగుతుందని వివరించారు అప్పటికి స్పందించకుంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని డిమాండ్ చేశారు.

## మళ్లీ కనిపించిన చిరుత పులి



**గండీడ్ మేజర్ న్యూస్:** లింగాయపల్లి గ్రామం సమీపంలో చిరుత పులి మళ్లి కనిపించింది అని వాహనదారులు తెలిపారు. శుక్రవారం ఉదయం తెల్లవారుజామున రంగారెడ్డి పల్లి గ్రామానికి చెందిన వ్యక్తి దాదాపూర్ గ్రామానికి వెళ్తుండగా చిరుత పులి బైకుకు అడ్డం వచ్చి రోడ్డు దాటి వెళ్లిపోయిందని తెలిపారు. సమాచారం అందుకున్న ఫారెస్ట్ అధికారి రాఘువేంద్ర అక్కడికి చేరుకొని చిరుత పులి కనిపించిన స్థలాన్ని పరిశీలించి ఎలాంటి ఆడవాళ్లు లభించలేదని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, చిరుత పులి కనిపిస్తే సమాచారం ఇవ్వాలని గ్రామస్తులకు తెలిపారు.

## ఉప్పునుంతల మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు

**- దాసర్లపల్లి, కామసానిపల్లి, లతీపూర్, గువ్వలోని పల్లిలో శంకుస్థాపనలు చేసిన ఎమ్మెల్యే వంశీకృష్ణ**



**ఉప్పునుంతల మేజర్‌న్యూస్:** ప్రజలకు మెరుగైన సౌకర్యాలు, అభివృద్ధి కార్యక్రమాలు అందించాలన్న లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం అనేక పథకాల రూపంలో ముందుకు వెళ్తుందని టీపీసీసీ ఉపాధ్యక్షులు %ు% అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ వంశీకృష్ణ గారు పేర్కొన్నారు.శనివారం ఉప్పునుంతల మండలంలోని పలు గ్రామాలలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు ఆయన శంకుస్థాపనలు చేశారు.దాసర్లపల్లి గ్రామంలో నూతన పంచాయతీ కార్యాలయం, కామసానిపల్లి గ్రామంలో అంగన్వాడీ కేంద్రం, లతీపూర్ గ్రామంలో అంగన్వాడీ కేంద్రం,గువ్వలోని పల్లి గ్రామంలో అంగన్వాడీ కేంద్రం,ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ మాట్లాడుతూ, "వచ్చే ఐదేళ్లలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో అచ్చంపేట నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించడమే నా లక్ష్యం. ప్రజల శ్రేయస్సు కోసం నిరంతరం కృషి చేస్తూ అభివృద్ధి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాను" అని తెలిపారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కట్ట అనంతా రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజేందర్, అచ్చంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంతటి రజిత మల్లేష్, ఎంపీడీవో మోహన్ లాల్,మాజీ జెడ్పిటిసి అనంత ప్రతాపరెడ్డి, సీనియర్ నాయకులు తిప్పర్తి నరసింహారెడ్డి, డిసిసి జనరల్ సెక్రటరీ జిల్లెల్ల జగత్ రెడ్డి, ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ కమిటీ మెంబర్ వెల్టూర్ రెన్నయ్య, గంగుల నరసింహారెడ్డి, విజేందర్ రెడ్డి,మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మేడముని భాస్కర్, మండల ఇన్చార్జి శేఖర్ గౌడ్, మాజీ అధ్యక్షులు మొగిలి మహేష్, ఎడ్ల నరేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు. అలాగే వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, యువజన కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన ఎమ్మెల్యే

**- నాల్గవ వార్డును అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా**

**- సబ్ రిజిస్టర్ ఆర్టీవో కార్యాలయాల ఏర్పాటుతో వార్డు మరింత అభివృద్ధి**

**- ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి**



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** వనపర్తి మున్సిపాలిటీ పరిధిలోని నాలుగవ వార్డు అభివృద్ధికి తన పూర్తి సహాయ సహకారాలు ఉంటాయని వార్డును మరింతగా అభివృద్ధి చేసే ప్రణాళికలో భాగంగానే సబ్ రిజిస్టర్. ఆర్టీవో కార్యాలయాలను నాలుగో వార్డులో నిర్మిస్తున్నామని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి తెలిపారు. శుక్రవారం పనుల జాతర కార్యక్రమంలో భాగంగా పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు శంకుస్థాపనలు చేపట్టారు ఈ సందర్భంగా వనపర్తి పట్టణ శివారు నర్సింగయ్య పల్లిలో గల జెఎన్‌టియు పీజీ కాలేజ్ కాంపౌండ్ వాల్‌కు మరియు సిసి రోడ్డు పనులకు సంబంధించిన భూమి పూజ కార్యక్రమంలో పాల్గొని కాంపౌండ్ వాల్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు సందర్భంగా ఆయన మాట్లాడుతూ వనపర్తి పట్టణం హైదరాబాదు రోడ్డు అన్ని విధాల అభివృద్ధి చెందాలని సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని మరియు ఆర్టీవో ఆఫీసును ప్రభుత్వ ఆసుపత్రి పీజీ కాలేజ్ కాంపౌండ్ మరియు సిసి రోడ్డు నాలుగో వార్డులో కోటి 20 లక్షల రూపాయలతో పలు సిసి రోడ్లు శివాంజనేయ స్వామి దేవాలయానికి 50 లక్షల రూపాయలు శాంక్షన్ చేయడం జరిగిందన్నారు మిషన్ భగీరథ పథకం కింద అమృత్ స్కీం కింద వాటర్ ట్యాంకు 80 లక్షల రూపాయలతో పనులు చేపట్టడం జరిగిందన్నారు మిషన్ భగీరథ పైప్లైన్ అదేవిధంగా వెనుకబడ్డ ప్రాంతానికి కావాల్సిన నిధులు ఇస్తానని చెప్పి వారి మాట ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డికి నాలుగో వార్డ్ ప్రజల తరపునుంచి స్థానిక మాజీ కౌన్సిలర్ పద్మ పరశురాం హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలియడం జరిగింది వారితోపాటు నాలుగోవార్డ్‌కు సంబంధించిన పెద్దలు యువకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు అందరూ హర్ష వ్యక్తం చేశారు.

## నష్టపరిహారం ప్రకటించాలి



**కోడేరు, మేజర్ న్యూస్:** గత పది రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు రైతులపై గట్టి ప్రభావం పడిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని పలు గ్రామాల్లో వర్షాకాలం ప్రారంభంలో వరి పంటలు సాగు చేయగా ఈ మధ్య కురిసిన భారీ వర్షాలకు పంటలు పూర్తిగా ధ్వంసం అయ్యాయని మండలంలోని ఆయా గ్రామాల రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎడతెరిపి లేకుండా కురిసిన భారీవర్షాలతో పంటలు అతలాకుతలం అయ్యాయని, దీంతో తీవ్ర నష్టం వాటిల్లిందని రైతులు వాపోతున్నారు. మండలంలోని పలు గ్రామాల్లో వరిసాగు పై ఆశలు పెట్టుకుని వరి నాట్లు సాగు చేస్తే అధిక ధరలకు ఎరువులు కొనుగోలు చేసి, కూలీలకు అధిక రేట్లు చెల్లించి వరి నాట్లు వేసినప్పటికీ కొన్నిచోట్ల పంటలు వరద ప్రవాహానికి తీవ్ర నష్టానికి గురై నష్టం వాటిల్లిందని రైతులు దిగాలు చెందుతున్నారు. అధిక వర్షాల కారణంగా లోతట్టు భూములు తీవ్ర నేల కోతకు గురైపంటలు కొట్టుకుపోయాయని పలువురు రైతులు ఆరోపిస్తున్నారు. ఇంకో రకంగా చెప్పుకున్నట్లయితే వాగు అంచు పరివాహక ప్రాంత పొలాలు వరద ప్రవాహానికి కొట్టుకుపోయి ఇసుక మేటలు వేసి తీవ్ర నష్టానికి గురయ్యామని అలాంటి రైతులను గుర్తించి ఉన్నతాధికారులు నష్టపరిహారం చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు. ఈ సంవత్సరం వర్షాల ఆగమనం ముందుగా ఉండడంతో కొందరు రైతులు ముందుగానే పంటలు సాగు చేశామని అట్టి పంటలు తీవ్ర వర్షాలకు పూర్తిగా దెబ్బతిన్నాయని అలాంటి పంటలను వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి అటు రైతులకు నష్టపరిహారం చెల్లించాలని ఆయా గ్రామాల్లోని రైతులు వేడుకుంటున్నారు. రైతులకు ఎటు చూసినా అతివృష్టితోనైనా, అనావృష్టితోనైనా నష్టమే



వాటిల్లుతుందే తప్ప లాభం చేకూరడం లేదని, ఇలాంటి సమయాల్లోనే ప్రభుత్వాలు స్పందించి రైతులకు నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు. నేల కోతకు గురై పంట కొట్టుకుపోయింది.



నాకు ఉన్న మూడెకరాల పొలంలో వరి సాగు చేస్తే భారీ వర్షాల కారణంగా వచ్చిన వరద ఉధృతికి పొలం నేల కోతకు గురై పూర్తిగా కొట్టుకుపోయింది. దీంతో నేను సాగుచేసిన వరి పంట ఏమి మిగలలేదు. ఉన్నతాధికారులు చొరవ చూపి నష్టపరిహారం చెల్లించాలి. పరిహారం చెల్లించి రైతులను ఆదుకోవాలి.

***– నరసింహ, రైతు, కోడేరు.***



భారీ వర్షాల వలన వరద ప్రవాహానికి పంటలు కొట్టుకుపోయిన పంట పొలాల రైతులను గుర్తించి క్షేత్రస్థాయిలో రెవెన్యూ, వ్యవసాయ శాఖ అధికారులు వెళ్లి నష్టపోయిన ఆయా పంటలను పరిశీలించి భూపేందర్ సింగ్ హుడా కమిటీ సిఫారసుల మేరకు ఆహార పంటలకు ఎకరాకు 20,000, వాణిజ్య పంటలకు ఎకరానికి 40,000 రూపాయల పరిహారం వెంటనే అందించాలి.

***ఎం శ్రీనివాసులు, తెలంగాణ రైతుసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి, కోడేరు***

### పనుల జాతర- భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీడీవో మంజుల



**ధరూర్ మేజర్ న్యూస్:** మండల పరిధిలోని పార్చర్ల గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పనుల- జాతర 2025 కార్యక్రమంలో భాగంగా ధరూర్ మండల కేంద్రంలోని పార్చర్ల గ్రామ పంచాయతీలో శుక్రవారం ఎంపీడీవో మంజుల ముఖ్య అతిథిగా హాజరై గ్రామసభ నిర్వహించారు ఎంపీడీవో మాట్లాడుతూ, మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద 100 రోజులు పని దినాలు కల్పించి కొత్త పనులను చేపట్టనున్నట్లు తెలియజేశారు. గ్రామీణ ప్రాంత ప్రజలు ఉపాధి కోసం వలస వెళ్లకుండా జాతీయ ఉపాధి హామీ పథకం కింద పని చేసుకోవాలన్నారు. అందులో భాగంగా సన్మాన కార్యక్రమాలు శానిటేషన్ వర్కర్లకు 100 రోజులు పూర్తి చేసిన వాచర్లకు శాలువతో ఘనంగా సన్మానించారు. కొత్త పనులకు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పని మంజూరు మరియు ప్రారంభ అనుమతి పత్రము శ్రీనాథ్ నాయుడు తండ్రి వెంకటేష్ కు పశువుల పాక ప్రోసిడింగ్ అందజేసి కొత్త పనులు భూమి పూజ చేసి ప్రారంభించారు. కార్యక్రమంలో ప్లాంటేషన్ మేనేజర్ ప్రవళిక, పంచాయతీ కార్యదర్శి ఎం డి మస్తాన్, టెక్నికల్ అసిస్టెంట్ అలిమ్ పాషా, ఫీల్డ్ అసిస్టెంట్ హనుమంతు, గ్రామ పెద్దలు గట్టు వెంకటేష్, మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పనుల జాతర- భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న ఏపీఓ సుజాత



**మల్దకల్ మేజర్ న్యూస్:** మండల పరిధిలోని తాటికుంట, కుర్తి రావుల చెరువు గ్రామాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పనుల-జాతర 2025 కార్యక్రమంలో భాగంగా మల్దకల్ మండల పరిధిలోని తాటికుంట గ్రామంలో శనివారం ఏ పీ ఓ సుజాత ముఖ్య అతిథిగా హాజరై గ్రామసభ నిర్వహించారు. ఏపీఓ సుజాత మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద 100 రోజులు పని దినాలు కల్పించి కొత్త పనులను చేపట్టనున్నట్లు తెలియజేశారు. గ్రామీణ ప్రాంత ప్రజలు ఉపాధి కోసం వలస వెళ్లకుండా జాతీయ ఉపాధి హామీ పథకం కింద పని చేసుకోవాలన్నారు.అందులో భాగంగా సన్మాన కార్యక్రమాలు శానిటేషన్ వర్కర్లకు 100 రోజులు పూర్తి చేసిన వాచర్లకు శాలువతో ఘనంగా సన్మానించారు. కొత్త పనులకు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పని మంజూరు, ప్రారంభ అనుమతి పత్రము తాటికుంట మాల చెన్నప్ప, కుర్తి రావు చెరువు గ్రామ వెంకట్ రెడ్డి కు పశువుల పాక ప్రోసిడింగ్ అందజేసి కొత్త పనులు భూమి పూజ చేసి ప్రారంభించారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ సెక్రెటరీ శివన్న, ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీనివాసులు, టెక్నికల్ అసిస్టెంట్ నరేష్, గ్రామ రైతులు, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

### కలెక్టర్‌ను కలిసిన జిల్లా సమాచార హక్కు పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షుడు



**రాజోలి మేజర్ న్యూస్:** ఈరోజు జోగులాంబ గద్వాల జిల్లా సమాచార హక్కు పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షుడు ఎండి నిషాక్ అధ్యక్షతన జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ బి యం సంతోష్ ని వారి కార్యాలయం నందు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది ఈ సందర్భంగా కలెక్టర్ గారు స్పందిస్తూ జోగులాంబ గద్వాల జిల్లా నందు సమాచార హక్కు పరిరక్షణ సమితి ఏర్పడడం సంతోషకరం కమిటీకి జిల్లా యంత్రాంగం పక్షాన ఎల్లప్పుడూ మా సపోర్ట్ ఉంటుందని అదేవిధంగా మీ కమిటీ పక్షాన సమాచార హక్కు చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించడం అవసరం ఎంతైనా ఉందని కమిటీ సభ్యులకు సూచించారు అనంతరం జిల్లా కేంద్రానికి విచ్చేసిన సమాచార హక్కు చట్టం స్టేట్ కమిషనర్లు శ్రీ పివి శ్రీనివాసరావు దీశాల భూపాల్ వైష్ణవి మెర్ల గారిని జిల్లా కలెక్టర్ పీఎం సంతోష్ జిల్లా ఎస్పీ తో కలిసి జోగులాంబ గద్వాల జిల్లా సమాచార హక్కు పరిరక్షణ సమితి పక్షాన స్వాగతం పలకడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో సమాచార హక్కు పరిరక్షణ సమితి జిల్లా ఉపాధ్యక్షులు రామ్మోహన్ జిల్లా జనరల్ సెక్రెటరీ తిక్కయ్య గారు,గద్వాల తాలూకా ఇన్చార్జి మేడం రామకృష్ణ గద్వాల్ తాలూకా అధ్యక్షుడు రవి ధరూర్ మండలం అధ్యక్షుడు విష్ణు గట్టు మండలం అధ్యక్షులు ఓంకార్ గద్వాల్ మండల అధ్యక్షులు అరిఫ్ గారు, ఐజా మండల అధ్యక్షులు హసన్, హ్యూమన్ రైట్స్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ వహీద్ ,ఎర్రవలి మండల అధ్యక్షులు జయన్న ,తదితర మండల అధ్యక్షులు సమాచార హక్కు పరిరక్షణ సమితి సభ్యులు పాల్గొనడం జరిగింది.

## మెడిటేషన్ శిక్షణలో వనపర్తి జిల్లా ప్రభుత్వ కళాశాల అధ్యాపకులు



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లా ప్రభుత్వ జూనియర్ కళాశాలల అధ్యాపకుల గద్వాల్ జిల్లాలో ఆర్ట్ ఫుల్ నెస్ ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది. ప్రతి కళాశాలలో విద్యార్థులకు భయము ఒత్తిడి ఆందోళన నుండి విముక్తి చేయడానికి, విద్యార్థి కౌన్సిలర్ గా బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో అపాయింట్ అయిన అధ్యాపకులకు, తేదీ 21.8.25 నుండి, 22.8 2025 వరకు, అధ్యాపకులకు రెండు రోజుల మెడిటేషన్ యోగ శిక్షణ కార్యక్రమం గద్వాల్ జిల్లాలో నిర్వహించడం జరిగింది. ప్రభుత్వ కళాశాల చదివే విద్యార్థుల యొక్క మానసిక ఆందోళనలు భయము ఒత్తిడి, గురికాకుండా, మన హద్దుల తెరలు లేకుండా, మనల్ని సంపూర్ణంగా చేసి, తద్వారా ప్రపంచాన్ని నూతన దృక్పథంతో చూసేలాగా చేస్తుందని హార్ట్ఫుల్నెస్ శిక్షణ కార్యక్రమం గద్వాల్ జిల్లాలో కన్హ శాంతి వనం రామచంద్ర మిషన్ వారి ఆధ్వర్యంలో శిక్షకురాలు లలిత, శరత్, బాలస్వామి ఆధ్వర్యంలో విద్యార్థుల మానసిక ఆందోళన, భయము, తొలగించటానికి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చివరి రోజు గద్వాల్ జిల్లా విద్యాధికారి హృదయ రాజ్ పాల్గొని విద్యార్థుల మానసిక ఒత్తిడి నుండి దూరం చేయాలని తెలియజేశారు. ఈ శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నవారు సి కృష్ణయ్య, ప్రవీణ్ కుమార్, బీరయ్య, వెంకటకృష్ణ, యాదగిరి, వెంకటేష్, కురుమూర్తి, చంద్రశేఖర్ రెడ్డి, సునీల్ కుమార్, కల్పన, సువర్ణ, సాజిదా బేగం అధ్యాపకులు పాల్గొన్నారు.

## నాగర్‌కర్నూల్ జిల్లాను పారిశ్రామిక క్యాడర్ గా ప్రకటించాలి

### - సిపిఐ జిల్లా కార్యదర్శి కామ్రేడ్, ఎండి, ఫయాజ్



**నాగర్ కర్నూల్, మేజర్ న్యూస్:** తెలంగాణ సిపిఐ 4వ, రాష్ట్ర మహాసభలు మేడ్చల్ జిల్లాలో ఘనంగా నిర్వహించారు, ఉత్తేజపూరితంగా ఉల్లాసంగా జరిగిన మహాసభలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ నాగర్ కర్నూల్ జిల్లా కార్యదర్శి కామ్రేడ్, ఎండి, ఫయాజ్ పాల్గొని మాట్లాడుతూ నాగర్ కర్నూల్ జిల్లా తీర్మానాలు 1 కల్వకుర్తి ఎత్తిపోతుల మహాత్మాగాంధీ ప్రాజెక్టులోని చివరి ఆయకట్టుకు నీ అందించే రకంగా డిజైన్ లో ఉన్న అన్ని రిజర్వేర్లు చిన్న కాలువలో పిల్ల కాలువలు ను నిర్మించి దాని కావాల్సిన భూసేకరణ చేసి తక్షణమే చివరి ఆయకట్టు వరకు నీళు అందించాల్సిందే తక్షణ అవసరం ఉంది. జిల్లాలో లభిస్తున్న ముడీ సర్కుల ద్వారా పరిశ్రమలు నిర్మించి ఈ ప్రాంతంలోని ప్రజానీకానికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉంది జిల్లాలో సిమెంటు రాయి సున్నపురాయి గ్రైనేడు ఎదురు బొంగు ఇతర అనేక ప్రకృతి సిద్ధమైన ముడి సరుకులు లభిస్తాయి అలాగే కృష్ణానది పరివాహక ప్రాంతంలో నీళ్లు పుష్కలంగా ఉంది కాబట్టి నాగర్ కర్నూల్ జిల్లాని పారిశ్రామిక క్యాడర్ గా ప్రకటించాలి. జిల్లాలో దశాబ్దాలుగా ప్రజలు కోరుకుంటున్న అతి ముఖ్యమైన సమస్య జడ్చర్ల నుంచి నంద్యాల్ పోయే నాగర్ కర్నూల్ కొల్లాపూర్ రైల్వే లైన్ అలాగే జడ్చర్ల నుండి మాచర్ల వయా అచ్చంపేట నుంచి మాచర్ల ప్రభుత్వ ఇప్పటికే ప్రతిపాదనలు పంపడం జరిగింది కానీ ఇప్పటికీ ప్రారంభానికి నోచుకోలేదు తక్షణ మే ఈ రెండు లైన్లను పనులు ప్రారంభించాల్సిన అవసరం ఉంది ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాల్లో కూడా ఒకే లైన్ వే రూట్ ఉంది కాబట్టి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ రైల్వే విస్తరణ కోసం ముందుకు రావాల్సిన అవసరం ఉంది అన్నారు.

## శ్రీ వెంకటేశ్వర ఐటిఐ ఆస్తులను కాపాడాలని స్థానిక తహశీల్దార్ కు వినతి పత్రం అందజేసిన అఖిలపక్ష నేతలు



**కొత్తకోట రూరల్ మేజర్ న్యూస్:** కొత్తకోట పట్టణంలో శ్రీ వెంకటేశ్వర విద్యా కమిటీ అని 1990 సంవత్సరంలో పొగాకు అయ్యప్ప మరియు రావుల రవీంద్రనాథ్ రెడ్డి ఐటిఐ కళాశాలను ఏర్పాటు చేసి దాని కొరకై కొత్తకోట శివారులో 443 సర్వే నెంబర్ నందు 5 ఎకరాల 06 గుంటల స్థలాన్ని కొనుగోలు చేయడం జరిగింది. అట్టి భూమిని బాలకిషన్ రావు దగ్గర కొనుగోలు చేయగా వారికి అదే సర్వే నంబర్ 443 లోనే ఉన్నటువంటి ఇతర భూమిని కొంత భాగం వీవర్స్ కాలనీకి మరియు అదే సర్వే నంబర్ లో వారికి గల పూర్తి భూమిని కూడా ఇతరులకు అమ్మివేయడం జరిగింది . ఆ సమయంలో వీవర్స్ కాలనీ వారు పట్టా మార్చుకోనందు వల్ల రికార్డుల్లో అమ్మకం దారుల పేరుపై అట్టి ఆస్తి దస్త్రాలలో అలాగే ఉండిపోయింది అట్టి ఆస్తిని ఈరోజు వారి యొక్క దత్తత వారసులు ఐటీఐ కి కేటాయించిన స్థలంలోకి అక్రమ చొరబాటుకు ప్రయత్నిస్తున్నారు .కావున తమరు పూర్వపు విక్రయ దస్తవేజులు పరిశీలించి సదరు వ్యక్తిపై ఉన్న రికార్డును తొలగించి ఐటిఐ ఆస్తులను కాపాడవలసిందిగా స్థానిక తహసిల్దార్ వెంకటేశ్వర్లు కు వినతిపత్రం సమర్పించిన ఐటిఐ విద్యా కమిటీ చైర్మన్ విశ్వనాథం గంగాధర్ . మరియు ఇతర కమిటీ సభ్యులు బోయేజ్, పొగాకు విష్వేశ్వర్, పాపయ్యగారి కృష్ణారెడ్డి, వేముల శ్రీనివాస్ రెడ్డి, గుండ్రాతి వామన్ గౌడ్, బీసం చెన్నకేశవ రెడ్డి, భరత్ భూషణ్, సుభాష్, ఎల్లంపల్లి నరేందర్ రెడ్డి, దాబా శ్రీనివాస్ రెడ్డి, అయ్యన్న, మిషేక్, ప్రేమదానం, లింగేశ్వర్, అడ్వికెట్ యాదగిరి, రాములు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి నాయకులను హౌస్ అరెస్ట్ చేసిన ధరూర్ మండల పోలీసులు



**ధరూర్ మేజర్ న్యూస్ :** మండలంలోని బిజెపి కార్యకర్తలను నాయకులను హౌస్ అరెస్టు చేసిన ధరూర్ మండల పోలీసులు బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రామచంద్రా రావు పిలుపు మేరకు బీజేపీ పాలమూరు ఎంపీ డీకే అరుణమ్మ సూచన మేరకు హైదరాబాద్ కు సెక్రటరీ ముట్టడి వెలుతారు అని ముందస్తు తెలుసుకొని ధరూర్ మండల ఎస్సై శ్రీహరి ఆదేశాల మేరకు మండలంలోని భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు జాంపల్లి వేమారెడ్డి, తిమ్మారెడ్డి,శేఖర్ రెడ్డి,, రాజేష్ అయ్య ,హౌస్ అరెస్ట్ చేయడం జరిగింది అనంతరం జిల్లా మాజీ ఉపాధ్యక్షులు కురువ కిష్టన్న మాట్లాడుతూ ఇటీవలి కాలంలో కొన్ని వర్గాలు మార్వాడీ గో బ్యాక్ అంటూ నినాదాలు పెడుతున్నాయి. ఈ నినాదం వెనుక ఉన్న ఉద్దేశం అసలు దేశ సమాజ ప్రయోజనాల కోసం కాదు. ఇది పూర్తిగా దేశం లో ఉన్న సమాజాన్ని కులాల వారీగా విడగొట్టి, మన మధ్య విభేదాలు రేపే కుట్ర మాత్రమే. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డిని సూటిగా అడుగుతున్నా అని మీరు ప్రపంచం దేశాలు తిరుగుతూ మా తెలంగాణ లో పెట్టుబడులు పెట్టండి అని అంటున్నారు.సంతోషం వాళ్ళు పెట్టుబడి పెట్టి వచ్చిన ఆదాయం వాళ్ళు వాళ్ళ దేశంకు తీసుకెళుతారు కాని మార్వాడి లు ఇక్కడే సంపాదించి ఇక్కడ పన్ను కడుతారు ఇక్కడే కొంటారు ఈ రాష్ట్ర జీడీపీ పెంచుతారు మంచి చెడు కు ఇక్కడే ఉంటారు కాని ఇన్ని రోజులు మార్వాడి వ్యతిరేకంగా ప్రేరేపిత ఉద్యమం సాగుతున్న మీరు నోరు మెదపకపోవడం దారుణం అని అన్నారు అదేవిదంగా ఈ మధ్య కొందరు ఆర్యావైశ్య లకు, బ్రాహ్మణులు, రెడ్డిస్ మరియు చాలా కులాల పై ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నరు ఇది దేశవ్యతిరేకం కార్యక్రమాలు కావున ముఖ్యమంత్రి తప్పకుండా స్పందించాలి అని అన్నారు.

## జాజాపూర్ లో పల్లె పనుల పండగ



నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ : నారాయణపేట మండలం జాజాపూర్ లో శుక్రవారం ఉపాధి హామీ పల్లె పనుల సంబరాలు ఘనంగా నిర్వహించారు. నారాయణపేట ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెంపర్నిక రెడ్డి ఆదేశాల మేరకుఊరూరా పనుల ప్రారంభోత్సవం కార్యక్రమం లో భాగంగా ఉపాధి హామీ పథకం కింద మన్నె విజయకుమార్ లబ్ది పొందిన గేదెల షెడ్డును జిల్లా మాత్స్య సహకార సంఘం అధ్యక్షులు ఏ.కాంత కుమార్ ప్రారంభించారు. స్పెషల్ ఆఫీసర్ రామకృష్ణ గ, టెక్నికల్ అసిస్టెంట్ ప్రవీణ్ గారు, పంచాయతీ సెక్రటరీ సుమ రెడ్డి గ్రామ యువకులు పాల్గొన్నారు.

## సర్కార్ బడిలో గ్రంథాలయాన్ని ప్రారంభించిన ఎంఈఓ



కృష్ణ మేజర్ న్యూస్ : మండలంలోని కున్ని ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు నల్లే శివరాజ్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన గ్రంథాలయాన్ని శుక్రవారం మండల విద్యాశాఖాధికారి నిజాముద్దీన్ ప్రారంభించారు. ఆనంతరం ప్రత్యేక తరగతి గదిలో రకరకాల బొమ్మలు, పుస్తకాలతో ఎంతో అందంగా అలంకరణ చేసిన సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులను ఎంఈఓ అభినందించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ ప్రతి రోజు క్రమ తప్పకుండా గ్రంథాలయానికి ఒక పీరియడ్ ను కేటాయించి విద్యార్థుల్లో పఠనాసక్తిని పెంపొందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నల్లే శివరాజ్, ఉపాధ్యాయులు అనిత, అమృత అశోక్, ప్రియాంక,మాధవి, సుప్రజ, విద్యార్థులు పాల్గొన్నారు.

## వాసవి మాతకు ముత్యాల హారంతో అలంకరణ



మక్తల్ మేజర్ న్యూస్ : పట్టణ కేంద్రంలో వెలసిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో శ్రావణమాసం 5వ శుక్రవారం సందర్భంగా అమ్మవారికి ముత్యాల హారాలతో అద్భుతంగా అలంకరించారు, అలాగే మహిళలు సామూహికంగా అమ్మవారికి ముత్యాలతో లలిత సహస్రనామాలు చేస్తూ ముత్యాలతో అర్చన చేశారు,మహిళలు అష్టోత్తరంచే కుంకుమార్చన అనంతరం ముత్యాల హారతి చేశారు. సాయంత్రం పల్లకి సేవ,రథోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షురాలు కొత్త మీరాబాయి, మక్తల్ ఆర్యవైశ్య మహిళా సంఘం అధ్యక్షులు మనసాని సరళ, కార్యదర్శి లంకాల సుజాత, మహిళా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## ఇది చరిత్ర సృష్టించే బిల్లు..!!



నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ : ప్రజా ప్రతినిధులు ఐదు సంవత్సరాలు, అంతకు మించి శిక్షపడే అవకాశమున్న తీవ్రమైన క్రిమినల్ కేసుల్లో అరెస్టయి 30 రోజులు జైల్లో ఉండే మంత్రులను 31వ రోజు పదవి నుంచి తొలగించే కీలక బిల్లును ఎన్డీఏ ప్రభుత్వం బుధవారం లోక్‌సభలో ప్రవేశపెట్టడం చరిత్ర సృష్టించే బిల్లు అంటూ కేంద్ర ప్రభుత్వ సహాయ న్యాయవాది రఘువీర్ అడ్వకేట్ బిల్లుపై సంతోషం వ్యక్తం చేశారు కేంద్రంలో ప్రధానమంత్రి సహా మంత్రులంతా, రాష్ట్రంలో ముఖ్యమంత్రి సహా మంత్రులంతా ఈ బిల్లు పరిధిలోకి తీసుకొని వచ్చేలా కేంద్ర ప్రభుత్వ నిర్ణయం తీరు అభినందించారు. ఈ బిల్లుపై ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న పార్లమెంట్లో ప్రతి ఒక్కరు సహకరించాలని డిమాండ్ చేశారు.

## ఊట్కూర్ కేజీబీవీలో ఇంగ్లీష్ సబ్జెక్టు అతిథి అధ్యాపకుల భర్తీకి దరఖాస్తులు

ఊట్కూర్ మేజర్ న్యూస్ : నారాయణపేట జిల్లా ఊట్కూర్ మండలం పులిమామిడి గ్రామంలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయంలో అతిథి మహిళా అధ్యాపకుల నియామకం కోసం అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ప్రిన్సిపల్ శ్రీమతి జి. లక్ష్మి ప్రకటనలో తెలిపారు. ఇంగ్లీష్ సబ్జెక్టు బోధించేందుకు బీఈడీ, సంబంధిత సబ్జెక్టులో పీజీ అర్హతలతో పాటు జిల్లా స్థానికత కలిగిన మహిళలు మాత్రమే దరఖాస్తు చేసుకోవచ్చుని తెలిపారు. ఆగస్టు 23 నుంచి 25వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరిస్తామని పేర్కొన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు తమ దరఖాస్తులను ఊట్కూర్ కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయంలో ససమర్పించాలన్నారు వివరాలకు 9652702389 నంబర్ ను సంప్రదించవచ్చని ప్రిన్సిపల్ ప్రకటనలో తెలిపారు.

## రోడ్డుపై వరి నాట్లు వేసి నిరసన తెలిపిన బిజెపి కార్యకర్తలు



నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ : రోడ్డు వర్షాలతో అధ్వాన్నంగా మారడంతో బురద మయమైన రోడ్డుపై బిజెపి నాయకులు, కార్యకర్తలు వరి నాట్లు వేసి నిరసన తెలిపారు. బీజేపీ నారాయణ పేట మండల శాఖ ఆధ్వర్యం లో బొమ్మను పాడ్ నుండి బోయిల పల్లె వరకు వెంటనే బిటి రోడ్డు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. రోడ్డు బురదమయం అయిన కారణంగా నారాయణ పేట కు వెళ్ళే విద్యార్థులకు , గర్భి ణులకు ప్రజలు చాల ఇబ్బం దులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే తాత్కాలికంగా మట్టి వేసి ప్రజలు రాకపోకలకు ఇబ్బంది లేకుండా చూడాలని ఆర్ అండ్ బి అధికారి రాములు కు ఫోన్ ద్వారా తెలిపారు.వీలైనంత త్వరలో ఎమ్మెల్యే బీటీ రోడ్డున వెంటనే పూర్తి చేయాలని లేనిపక్షంలో ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసును ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో బిజెపి నాయకులు చిన్నప్ప యాదవ్,సాఖ ప్రవీణ్, రవి, చాకలి రామకృష్ణ, భాస్కర్ యాదవ్, పెంటప్ప, అబంగాపూర్ నర్సింలు, కావలి నరసింహులు, సంతోష్, చాకలి నవీన్, రాము, వడ్ల కిషోర్, సంఘ శేఖర్, సంఘ అరవింద్ పాల్గొన్నారు.

## పేట లో గణేష్ మార్గ్ ను పరిశీలించిన అధికారుల బృందం



నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ : రాబోయే గణేష్ ఉత్సవాల సందర్భంగా నారాయణపేట జిల్లా కేంద్రంలో వినాయక విగ్రహాలను నిమజ్జనం చేసే కొండ రెడ్డి పల్లి చెరువు మరియు గణేష్ మార్గ్ ను పరిశీలించి ముంద స్తు తీసుకోవాల్సిన చర్యల గురించి అధికారులకు తెలి పారు. కొండ రెడ్డి పల్లి చెరువు నుండి జిల్లా కేంద్రంలోని గణే ష్ మార్గ్ ను మెయిన్ చౌక్ నుండి సరబ్ బజార్, గుడ్ లక్ కమాన్, హజారి హోటల్, మాసుమలీదర్గా, అంబా భవాని టెంపుల్, చౌడేశ్వరి టెంపుల్, కాలమ్మ గుడి, ఉట్కూర్ మజీద్ మెయిన్ రోడ్, ఓల్డ్ బస్టాండ్ తదితర మార్గంలో అధికారుల బృం దం పరిశీలించి రోడ్డు పై గుంతలు ఉన్నచోట మరమ్మ త్తులు చేయాలని, రోడ్డుపైన విద్యుత్ వైర్లు, కేబుల్ వైర్లను తొలగించాలని, రోడ్డుకు అడ్డం గా ఉండే చెట్లను కొమ్మలను తొలగించాలని అధికారులకు ఆర్డీఓ రామచందర్, డీఎస్పీ లింగయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో నారాయణపేట సీఐ శివశంకర్, ఎస్ఐ వెంకటే శ్వర్లు, ఇరిగేషన్, విద్యుత్, మున్సిపల్, ఫిషరీస్ తదితర అధికారుల బృందం పాల్గొన్నారు.

### సమాచార హక్కు చట్టం పౌరులకు పారదర్శకత, బాధ్యతాయుత పరిపాలన కోసం
### - సమాచార హక్కు చట్టం కమిషనర్ పీవీ. శ్రీనివాస్ రావు



జోగులాంబ గద్వాల మేజర్ న్యూస్ : పాలనలో పారదర్శకత కోసమే 2005లో సమాచార హక్కు చట్టాన్ని తెచ్చారని, ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో సిటిజన్ చార్ట్ ను తప్పనిసరిగా ప్రదర్శించాలని ఇన్ఫర్మేషన్ యాక్ట్ కమిషనర్ పి.వి. శ్రీనివాస్ రావు అధికారులకు సూచించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సమాచార హక్కు చట్టంపై రాష్ట్ర సమాచార కమిషనర్ ఆధ్వర్యంలో పీఐవో, అపిలెట్ అధికారులకు చట్టం పట్ల నిర్వహించిన అవగాహన సదస్సులో సమాచార కమిషనర్లు దేశాల భూపాల్, శ్రీమతి. వైష్ణవి మేర్ల, జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ , ఎస్పీ శ్రీనివాస్ రావులతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఎస్పీ శ్రీనివాసరావు, అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ, ఆర్డీఓ అలివేలు, వివిధ శాఖల పిఐఓ లు, అప్పీలెట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### బిజెపి రాష్ట్ర పార్టీ ప్రజా సమస్యలపై పిలిపిస్తే అరెస్టులా.....



అచ్చంపేట మేజర్ న్యూస్ : డ్రైనేజ్ వ్యవస్థ నాలా వ్యవస్థ రోడ్లపై గుంతల మయంగా మారిన దుస్థితి గురించి ప్రశ్నిస్తే అరెస్టులా అని అమ్రాబాద్ బిజెపి మండల అధ్యక్షులు బొడ్డుపల్లి శ్రీనివాస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలంలో భారతీయ జనతా పార్టీ నాయకులను అక్రమంగా తెల్లవారుజామున 4 గంటలకు పోలీసులు అరెస్టు చేసి స్టేషన్ తరలించారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు గంగిశెట్టి నాగరాజు, నోముల చంద్రయ్య గౌడ్,జబ్బు కృష్ణ యాదవ్, నోముల రాజు గౌడ్, భోగరాజు శంకర్,ఉప్పల పరమేష్, నోముల శంకర్ గౌడ్, కంచర్ల అజయ్, టేకులపల్లి మల్లేష్ యాదవ్,తదితరులు అరెస్టు చేసిన వారిలో ఉన్నారు.

## వినాయక విగ్రహాల మండపాలను రోడ్లమీద వేయరాదు
## ఎస్సై నరేష్ కుమార్



గోపాలపేట మేజర్ న్యూస్ : గోపాలపేట మండలంలో వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసిన వారు విగ్రహాల మండపాలను రోడ్లమీద వేయరాదని ఎస్ఐ నరేష్ కుమార్ తెలిపారు మండపాలను రోడ్లమీద వేసి ఇతరులకు ఇబ్బంది కలిగిస్తారు వారికి మండపం నిర్వహణకు అనుమతులు ఇవ్వబడవని అని మండపాల దగ్గర ఎలాంటి డీ జే లు ఎక్కువ సౌండ్ వచ్చే బాక్సులు పెట్టవద్దని తెలిపారు వినాయక విగ్రహం పెట్టే ప్రతి ఒక్కరు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని ఎస్ఐ తెలిపారు.

## రేషన్ డీలర్లకు చేరిన రేషన్ బియ్యం సంచులు



ఐజ మేజర్ న్యూస్ : జోగులాంబ గద్వాల్ జిల్లా ఐజ మండల పరిధిలో శుక్రవారం రోజున రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రేషన్ బియ్యం కార్యక్రమంలో రేషన్ బియ్యం ని సంచులలో అందించేందుకు ప్రభుత్వం సంచులను ఇస్తుందన్న విషయం మనకు తెలిసిందే. అయితే ఆ సంచులను నిన్న ఐజ పట్టణంలోని సివిల్ సప్లై గోదాంలో సివిల్ సప్లై డిటి పురుషోత్తం గౌడ్ ఖాళీ సంచులలో రేషన్ డీలర్లకు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అర్హులైన వారికే సంచులను అందించి కచ్చితంగా ప్రతి ఒక్క కుటుంబానికి సంచి చేరే విధంగా అలాగే బియ్యం పక్కదో పట్టించకుండా రేషన్ కార్డ్ హోల్డర్లకు మాత్రమే బియ్యం చేరే విధంగా డీలర్లు చర్యలు తీసుకోవాలని ఆ విధంగా వారు వృత్తి ధర్మం నుండి నెరవేర్చాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్ల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రాములు, గోదాం అకౌంటెంట్ రామకృష్ణ, డీలర్లు చిన్న శీను, నాగన్న తదితరులు ఉన్నారు.

## తెగిన కాల్వకు మరమ్మత్తు

కోడేరు, మేజర్ న్యూస్: మండల పరిధిలోని బావా యిపల్లి గ్రామానికి చెందిన చెరువు కట్ట గురువారం తెగిపోయింది. దీంతో చెరువు కట్ట కిందగల 40 ఎకరాల పొలాలకు సాగునీరు అందే పరిస్థితి లేక అక్కడి రైతులు ఇబ్బందులకు గురవుతున్నారు. దీంతో శుక్రవారం గ్రామస్తులు మాజీ సర్పంచ్ వేణుగోపాల్ యాదవ్ దృష్టికి తీసుకువచ్చారు. ఆయన వెంటనే స్పందించి మెగా కంపెనీ అధికారులతో మాట్లాడి తక్షణమే మరమ్మతులు చేయించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు వేణుగోపాల్ యాదవ్ కు కృతజ్ఞతలు తెలిపారు.

## పనుల జాతర కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎంపీడీవో



కోడేరు, మేజర్‌న్యూస్: పనుల జాతర కార్యక్రమాన్ని ఎంపీడీవో శ్రవణ్ కుమార్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఆర్థిక సంవత్సరంలో చేపట్టబోయే పలు అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. అదేవిధంగా గత సంవత్సరం కూడా చేసిన పనులపై చర్చించారు. పలు అభివృద్ధి కార్యక్రమాల కు రూపకల్పన చేయాలని వారు అన్నారు. ఈ సంవత్సరం ఉపాధి హామీ పథకంలో ఎక్కువ పని రోజులు చేసిన ఒకరిని గుర్తించి సన్మానించాలని ఆయన అన్నారు. పలు అభివృద్ధి కార్యక్రమాలకై ప్రతి ఒక్కరు సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, గ్రామస్తులు ఉన్నారు.

## ముందస్తు అరెస్టులు తగవు



కోడేరు, మేజర్ న్యూస్: రేషన్ డీలర్ల సమస్య పరిష్కారం కోరుతూ శుక్రవారం ప్రభుత్వానికి తమ నిరసనను రాష్ట్ర వ్యాప్తంగా వ్యక్తం చేయడానికి ఇచ్చిన పిలుపుకు బిజెపి పార్టీ మద్దతిచ్చింది. ముందస్తుగా కోడేరు పోలీసులు బీజేపీ నాయకులను అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ లో నిర్బంధించారు. అరెస్టులు, నిర్బంధాలు ప్రజా తిరుగుబాటును అణచలేవని బీజేపీ నాయకులు రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఏళ్లతరబడి ఒకే కమీషన్ తో వెట్టిచాకిరి చేయించుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో రవీందర్ రావు, బద్దుల రాజు, పబ్బతి అశోక్, మేడిమాకుల శేఖర్, సోప్పరి రామకృష్ణ, బాలపీరు, పాదేంద్ల శేఖర్, రేషన్ డీలర్లు ఉన్నారు.

## ప్రశాంత వాతావరణంలో వినాయక పండుగ నిర్వహించాలి. ఎస్సై బి నరేష్



తెలకపల్లి మేజర్ న్యూస్ : ప్రశాంత వాతావరణంలో వినాయక చవితి పండుగ నిర్వహించాలని ఎస్సై నరేష్ అన్నారు, పోలీస్ స్టేషన్లో శుక్రవారం మండల వ్యాప్తంగా వినాయక ఉత్సవ కమిటీలకు అవగాహన సమావేశం నిర్వహించారు, సమావేశంలో ఎస్సై బి నరేష్ మాట్లాడుతూ నిర్వాహకులు వినాయక విగ్రహాల ఏర్పాటులో తప్పనిసరిగా అనుమతి తీసుకోవాల్సి ఉందని చెప్పారు, డీజే సౌండ్ ఎట్టి పరిస్థితుల్లో ఉపయోగించ రాదని స్పష్టం చేశారు, వివిధ నిబంధనలు వివరించారు, మండల విద్యుత్ ఏఈ శంతన్ తేజ మాట్లాడుతూ వినాయక మండపాల వద్ద విద్యుత్ దీపాలు ఏర్పాటు సొంతంగా చేసుకోకూడదని, విద్యుత్ సిబ్బంది ద్వారా మాత్రమే లైటింగ్ ఏర్పాటు చేయాల్సి ఉంది అన్నారు, వివిధ జాగ్రత్త చర్యలను వివరించారు, ఆర్. ఐ. రామస్వామి, హెడ్ కానిస్టేబుల్ పరశురాములు, సిబ్బంది, పాల్గొన్నారు.

## అంకిత భావంతో పనిచేసి సంఘం అభివృద్ధికి కృషి చేయాలి



వనపర్తి రూరల్ మేజర్న్యూస్: అంకితభావంతో పనిచేసి గౌడ కులస్తుల సమస్యల పరిష్కారంతోపాటు సంఘం అభివృద్ధికి కృషి చేయాలని జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు వలస శ్రీనివాస్ గౌడ్ నూతనంగా ఎన్నికైన కార్యవర్గానికి సూచించారు. శుక్రవారం వనపర్తి జిల్లా కేంద్రంలో వనపర్తి మండల గౌడ సంఘ నూతన కమిటీనీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఇందులో భాగంగా వనపర్తి మండల గౌడ సంఘం అధ్యక్షునిగా తిరుపతయ్య గౌడ్ ఉపాధ్యక్షులుగా .కాటమోని శరత్ గౌడ్, ఖాసీం గౌడు ప్రధాన కార్యదర్శిగా అశోక్ గౌడ్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే. రవీందర్ గౌడ్. కోశాధికారి కాట గౌని శ్రీనివాస్ గౌడ్ గౌరవాధ్యక్షులుగా శ్రీనివాస్ గౌడ్ రాములు గౌడ్ గౌడ సంఘం సలహాదారులు సూర్యం గౌడ్ వనపర్తి మండల యూత్ అధ్యక్షుడు గా బాధ గౌని సురేష్ గౌడ్. వనపర్తి మండలం గౌడ సంఘం యూత్ ప్రధాన కార్యదర్శిగా ఆర్ గంగాధర్ గౌడ్ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది. నూతనంగా ఏర్పడినటువంటి మండల కమిటీకి వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నియమించబడిన నూతన కమిటీ సభ్యులకు నియామక పత్రాలు అందజేసి ఘనంగా శాలువాతో సన్మానం చేసి వనపర్తి జిల్లా గౌడ సంఘం తరపు నుండి వారికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేయడం జరిగినది. ఈ యొక్క కార్యక్రమంలో వనపర్తి జిల్లా గౌడ సంఘం అధ్యక్షుడు పలుస శ్రీనివాస్ గౌడ్ జిల్లా గౌరవ సలహాదారులు నరసింహాగౌడ్ ఆంజనేయులు గౌడ్ ఉపాధ్యక్షులుసంగమేశ్వర గౌడ్ కృష్ణ గౌడ్ ప్రధాన కార్యదర్శి రామన్ గౌడు వర్కింగ్ ప్రెసిడెంట్ పులిజాల బాలరాజు గౌడ్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ అక్కల నరేందర్ గౌడ్,, జాయింట్ సెక్రెటరీ లు తిలకేశ్వర్ గౌడ్ కొండ శ్రీనివాస్ గౌడ్ మీడియా కన్వీనర్ సారే పురేందర్ గౌడ్. వనపర్తి పట్టణ గౌడ సంఘం అధ్యక్షుడు బత్తుల వినోద్ గౌడ్,, వనపర్తి మండలం సభ్యులు తిరుపతయ్య గౌడ్ అశోక్ గౌడు రాములు గౌడ్ శరత్ గౌడ్ ,,,రవీందర్ గౌడు మండల సభ్యులు పానగల్ మండల సభ్యులు రాజవర్ధన్ గౌడ్, శరత్ గౌడ్ అకీ రమేష్ గౌడ్ గంగాధర్ గౌడ్. కాటమను శ్రీనివాస్ గౌడ్, అశోక్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## నానో యూరియా ఖర్చు తక్కువ.. దిగుబడి ఎక్కువ..



కృష్ణ మేజర్ న్యూస్ : రైతన్నలకు నానో ద్రవ రూప యూరియా తక్కువ ఖర్చుతో పాటు పంట అధిక దిగుబడినిస్తూ ఎంతగానో ఉపయోగపడుతుందని మండల వ్యవసాయ అధికారి సుదర్శన్ గౌడ్ అన్నారు. శుక్రవారం మండలంలోని చేగుంట గ్రామంలో రైతు వేదిక భవనంలో అన్నదాతలకు నానో యూరియా వాడకంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గుళికల ఎరువుల కంటే నానో యూరియా చాలా మేలైనవి, లాభదాయకమని సూచించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ గుళికల యూరియాకు బదులుగా నానో యూరియాను ఉపయోగించాలని, ఈ నానో యూరియా బాటిల్ 500మి.లీ ,45 కేజీల బస్తా గుళికల యూరియాతో సమానం అన్నారు. యూరియా బస్తా రూ.270 కాగా, అరలీటర్ నానో యూరియా రూ.225 కే లభిస్తుంది. అధికమొత్తంలో నత్రజనిని అందించే ఈ ఎరువుల ద్వారా మొక్కల్లో పచ్చదనం,చురుకైన పెరుగుదలకు పంట అభివృద్ధికి ముఖ్యమైన పోషకం అన్నారు. నానో యూరియా తో పంట దిగుబడి పెంచడంతోపాటు పర్యావరణ కాలుష్యాన్ని, రైతుల శ్రమను కూడా తగ్గిస్తుందని పేర్కొన్నారు. ఈ నానో యూరియా కణాలు చిన్నవిగా ఉండడంతో పంటకు 80శాతం కన్నా ఎక్కువగా చేరుతూ మొక్కలకు నత్రజని అవసరాన్ని సమర్థవంతంగా తీరుస్తూ ఆకుల్లో కిరణజన్య సంయోగక్రియ పెంచుతూ వేరు వ్యవస్థలో కణజాలం వృద్ధికి ఉపయోగపడుతుందన్నారు. కావున యూరియా కొరత రైతులను తీవ్రంగా వేదిస్తుందని ఈ గుళికల యూరియాకు బదులుగా నానో యూరియా ను పంటలకు ఉపయోగించి అధిక దిగుబడులు సాధించాలని రైతన్నలకు మండల వ్యవసాయ అధికారి సుదర్శన్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు,గ్రామ పెద్దలు,యువకులు,మహిళలు పాల్గొన్నారు.

## అయిజను రెవెన్యూ డివిజన్గా ఏర్పాటు చేయాలి



ఐజ మేజర్న్యూస్: ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలోనే విస్తీర్ణంలోనూ జనాభా లోను అతిపెద్ద మండలం గా ఉన్న ఐజను రెవెన్యూ డివిజన్ మార్చాలని స్థానిక ఆర్ఐకి మెమోరండం అందించిన బిజెపి నాయకులు మాట్లాడుతూ జోగులాంబ గద్వాల జిల్లా ప్రజలకు తక్షణ అవసరమైన అంశం అయిజ పట్టణాన్ని రెవెన్యూ డివిజన్ గా ఏర్పాటు చేయడం. ప్రస్తుతం జిల్లాలో కేవలం ఒకే రెవెన్యూ డివిజన్ మాత్రమే ఉండడం వల్ల, ప్రజలు చిన్నా, పెద్దా పరిపాలనా పనుల కోసం గద్వాలకు వెళ్లవలసి వస్తోంది. దీని వలన సమయం, డబ్బు, శ్రమ వృథా అవుతోంది. అయిజ పట్టణం మండలం, గట్టు, మల్దకల్, వడ్డేపల్లి, రాజోలి మండలాల కలిపిన జనాభా దాదాపు 3.50 లక్షలు అయిజ మున్సిపాలిటీ ఇప్పటికే వాణిజ్య, విద్య, వ్యవసాయ కేంద్రంగా అభివృద్ధి చెందుతోంది. చుట్టుపక్కల మండలాలకు కూడా ఇది ప్రధాన కేంద్రంగా ఉంది. కాబట్టి, అయిజ ను రెవెన్యూ డివిజన్ గా ఏర్పాటు చేయడం అత్యవసరం. డివిజన్ ఏర్పాటు చేస్తే తక్షణంగా వచ్చే సదుపాయాలు, కోర్టు %-% ప్రజలకు త్వరితగతిన న్యాయం అందుతుంది. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం అందుబాటులో ఉంటుంది, డివిజన్ స్థాయి కార్యాలయాలు, మరియు ముఖ్యంగా ఏదైనా అగ్నిప్రమాదం జరిగితే ఫైర్ స్టేషన్ అందుబాటులో ఉంటుంది, పెరుగుతున్న పట్టణానికి, వాణిజ్య కేంద్రాలకు భద్రత కల్పిస్తుంది. ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు దూరప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం ఉండదు. ప్రభుత్వ మహిళా జూనియర్ కళాశాల వాళ్ళ అమ్మాయిల భద్రతా సమస్యలు, ఆర్థిక ఇబ్బందులు తొలగిపోతాయి. ఇవేకాక డివిజన్ ఏర్పాటు వల్ల లాభాలు ప్రజలకు త్వరిత పరిపాలనా సేవలు లభిస్తాయి. విద్య, వైద్య, వాణిజ్య, రవాణా రంగాల్లో అభివృద్ధి సాధ్యమవుతుంది. జిల్లా అభివృద్ధి సమానంగా విస్తరిస్తుంది. అందువలన, భారతీయ జనతా పార్టీ తరపున, ప్రజల తరపున, అయిజ పట్టణాన్ని రెవెన్యూ డివిజన్ గా ఏర్పాటు చేసి, అవసరమైన ప్రభుత్వ సదుపాయాలను వెంటనే కల్పించాలని ప్రభుత్వాన్ని మీ ద్వారా కోరుతున్నాము ఈ కార్యక్రమంలో ఐజ పట్టణ అధ్యక్షులు భగత్ రెడ్డి జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి వెంకటేష్ యాదవ్ జిల్లా కౌన్సిల్ మెంబర్ గిడ్డన్న పులికల్ రాజశేఖర్ పట్టణ ఉపాధ్యక్షులు లక్ష్మణ్ గౌడ్, కె అంజి టి. నరసింహులు శంకర్ దేశన్న మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఐజ శ్రీ కృష్ణవేణి ప్రైవేట్ హై స్కూల్ యజమాని మధుసూదన్ రెడ్డిని కఠినంగా శిక్షించాలి.



ఐజ మేజర్ న్యూస్ : ఐజలో విద్యార్థిని చితకబాదిన పాఠశాల విషయమై జిల్లా కేంద్రం లోని చైల్డ్ వెల్ఫేర్ చైర్పర్సన్ కు ఫిర్యాదు చేసిన అనంతరం బీఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు కురువ పల్లయ్య మాట్లాడుతూ జోగులంబ గద్వాల జిల్లా ఐజ మండల కేంద్రంలోని శ్రీ కృష్ణవేణి ప్రైవేట్ హైస్కూల్ యజమాని ఫీజుల పేరుతో విద్యార్థులను తీవ్రంగా మనస్థాపానికి గురి చేస్తూ ఐదవ తరగతి చదువుతున్న చరణ్ తేజ అనే విద్యార్థిని వీపు పైన వాతలు పడేవిధంగా తల పైన గుడపలు కట్టే విధంగా తీవ్రంగా కొట్టి చిత్ర హింసలు పెట్టినాడు. ఆర్టిఇ ఆక్ట్ 2009 ప్రకారం కార్పొరల్ పనిష్మెంట్ నిషేధం. అయినా ఈ పాఠశాల యజమాని ఇప్పటికి రెండుసార్లు ఉల్లంఘించి విద్యార్థులను తీవ్రంగా కొడుతున్నాడు. నడిపేదే ప్రైవేటు స్కూలు మళ్ళీ అందులో కోచింగ్ పేరుతో విద్యార్థుల నుంచి అక్రమంగా భారీగా దోపిడీ చేస్తూ విద్యార్థుల నుంచి రక్తం తాగుతున్నాడు. విద్యా హక్కు చట్టంకు విరుద్ధంగా ప్రైవేట్ స్కూల్లో అక్రమంగా కోచింగ్ సెంటర్ లను నడుపుతూ విద్యార్థులను చిత్ర హింసలకు గురి చేస్తూ భారీ ఎత్తున ఫీజులు దోపిడీ చేస్తూ చిత్ర హింసలు పెడుతున్నటువంటి ఆ స్కూల్ యజమానిని ఆ స్కూల్ గుర్తింపుని తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఇది రెండోసారి, గతంలో కూడా జనవరి మంత్ లో రెండవ తరగతి చదువుతున్న విరాట్ శంకర్ నాయక్ అనే విద్యార్థిను కూడా తీవ్రంగా ఫీజుల పేరుతో కొట్టడం (చితక బాదడం) జరిగింది. అప్పుడు కూడా చైల్డ్ వెల్ఫేర్ కు మరియు జిల్లా కలెక్టర్ గారికి ఫిర్యాదు చేయడం జరిగింది అయినా చర్యలు తీసుకోలేదు. ఇక డీఈవో అయితే అసలే పట్టించుకోవడం లేదు. ప్రైవేట్ స్కూళ్ల అరాచకాలు నడిగడ్డ జిల్లాలో రోజురోజుకు పెరుగుతూ పోతూ విద్యార్థుల ప్రాణాలు కల్పిస్తున్నారు బస్సులతో కూడా గుద్ది చంపుతున్నారు.తక్షణమే ప్రైవేట్ స్కూల్లో నడుస్తున్నటువంటి కోచింగ్ సెంటర్లను నిషేధించి ఆ స్కూళ్ల గుర్తింపు రద్దు చేయాలని డిమాండ్ చేశారు.తక్షణమే జిల్లా కలెక్టర్ స్పందించి ఈ ప్రైవేటు స్కూళ్లపైన కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో నాయకులు మాధవ్, మహేష్, కిరణ్ తదితరులు ఉన్నారు.

## పెండింగ్ ప్రాజెక్టులపై రాష్ట్ర వ్యాప్తంగా పోరాటాలు సాగించాలి




గద్వాల టౌన్ మేజర్ న్యూస్: జిల్లా ప్రాజెక్టుల పునర్నిర్మాణం కోసం,పెండింగ్ ప్రాజెక్టులను త్వరగా పూర్తి చేయడం కోసం పోరాటాలు సాగించాలని రాష్ట్ర సీపీఐ నాలుగవ మహాసభలలో జోగులాంబ గద్వాల జిల్లా కార్యదర్శి బి.ఆంజనేయులు మాట్లాడారు. ఈనెల 20 నుంచి 22వరకు మేడ్చల్ జిల్లాలో జరుగుతున్న సిపిఐ రాష్ట్ర 4వ మహాసభలలో ఈరోజు జిల్లా ప్రజా రైతు సమస్యలు పెండింగ్ మరియు పునర్ నిర్మాణ ప్రాజెక్టుల అంశాల పైన జిల్లా కార్యదర్శి బి ఆంజనేయులు చర్చల్లో పాల్గొని పలు సమస్యల పైన సిపిఐ గా పోరాటాలు సాగించేందుకు తీర్మానాలు ప్రవేశ పెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జోగులాంబ గద్వాల జిల్లాలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 12 మండలాల్లో మహాసభలను ఏర్పాటు చేసి 12 మండలాల్లో నూతన కమిటీలను ఏర్పాటు చేయడం జరిగిందని,అలాగే ఇతర ప్రజా సంఘాలను కార్మిక సంఘాలను కూడా ఏర్పాటు చేయడం జరిగిందని మహాసభలో పేర్కొన్నారు.అలాగే జిల్లాలో ఉన్నటువంటి ప్రజా సమస్యలు రైతులు కార్మిక సమస్యలపై ప్రస్తావించారు. దీంతోపాటు సీడ్ పత్తి రైతుల ఎదుర్కొంటున్నటువంటి సమస్యలు, మోసాలను సభ ముందు ఉంచారు. భవిష్యత్తులో ప్రజా సమస్యలతో పాటు పెండింగ్ ప్రాజెక్టుల పైన కొత్తగా నిర్మాణం చేపట్టే ప్రాజెక్టుల పైన సిపిఐ పార్టీగా పోరాటాలు సాగించాలని రాష్ట్ర మహాసభ దృష్టికి సూచించారు. దీంతోపాటు జిల్లాలో పార్టీ ప్రజాసంఘాలు రైతు సంఘాలు కార్మిక సంఘాల విద్యార్థి యువజన సంఘాల నిర్మాణం పైన భవిష్యత్తులో తీసుకోవలసిన చర్యల గురించి ప్రస్తావించారు. అలాగే రాష్ట్రంలో దేశంలో జిల్లాలో ఉన్నటువంటి రాజకీయ అంశాలను మన సిపిఐ పార్టీ ఎదుర్కొంటున్న సమస్యలను మరియు భవిష్యత్తులో గద్వాల జిల్లాలో అన్ని సమస్యల పైన ఉద్యమాలు సాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జోగులాంబ గద్వాల జిల్లా నుంచి సీపీఐ జిల్లా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధి చెందినప్పుడే దేశాభివృద్ధి సాధ్యమవుతుంది: ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి



కెటి దొడ్డి: మేజర్ న్యూస్: మండలం పరిధిలోని మైలగడ్డ గ్రామంలో మరియు కె.టి దొడ్డి మండల కేంద్ర లో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద గ్రామ పంచాయతీ భవనం నిర్మాణం భూమి పూజ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, జిల్లా స్థానిక సంస్థల కలెక్టర్ నర్సింగ్ రావు హాజరయ్యారు. నూతన గ్రామ పంచాయతీ భవనం నిర్మాణం భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు అనంతరం వారు మాట్లాడుతూ... ఎమ్మెల్యే ఈ సంవత్సరం కూడా వందరోజుల పని దినాలు కల్పించి కొత్త పనులను చేపట్టనున్నట్లు తెలియజేశారు. గ్రామీణ ప్రాంత ప్రజలు ఉపాధి కోసం వలసలు వెళ్లకుండా జాతీయ ఉపాధి హామీ పథకం క్రింద పని కల్పించనున్నట్లు తెలిపారు. గ్రామానికి అవసరమైన సిసి రోడ్లు, మరుగుదొడ్లు, గ్రామపంచాయతీ భవనాలు, అంగన్వాడి కేంద్రాలలు, గ్రామానికి అవసరమైన ఇతర మౌలిక వసతులను కల్పించడం జరుగుతుందన్నారు. 20 లక్షల రూపాయలతో గ్రామంలో కొత్తగా గ్రామ పంచాయతీ భవనాలు శంకుస్థాపన చేసుకోవడం జరిగిందని అన్నారు. ఇట్టి భవనాన్ని వచ్చే మార్చ్ మాసంతం వరకు పూర్తి చేయడం జరుగుతుందన్నారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద గ్రామాలలో మురికి కాలువలు, ఇంకుడు గుంతలు నిర్మించి మురికి నీరు నిలవకుండా చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. గ్రామాలలో పారిశుధ్యం పనులు చేపట్టి దోమలు సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. పనుల జాతరలో భాగంగా జిల్లాలో ఈ సంవత్సరం కొత్తగా 2 వేల కోట్లతో పనులను చేపట్టడం జరుగుతుందన్నారు. ఇందుకు గాను ఇప్పటికే మూడు వేల పనులను గుర్తించడం జరిగిందని. అర్హులైన వారికి కొత్తగా రేషన్ కార్డులు అందించడం జరుగుతుందని, ఎవరు కూడా ఉపాధి కోసం వలసలు వెళ్ళవద్దని కోరారు. నేను ఎమ్మెల్యేగా గెలిచిన అప్పటినుండి గ్రామాలను అభివృద్ధి చెందాలని చాలా రోజు నుంచి గ్రామాల అభివృద్ధి చెందుతున్న గ్రామాలలో అన్ని సదుపాయాలు కల్పించి అభివృద్ధి పరచుకోవడం జరుగుతుందన్నారు. అన్ని గ్రామాలలో అవసరమైన రూపాయలతో సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణంలో ఇందిరమ్మ ఇండ్లు తదితర మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందన్నారు.ఒక ఇంకుడు గుంత కు 7000 రూపాయలు అందించడం జరుగుతుంది అన్నారు. గ్రామంలో కొత్తగా రేషన్ కార్డులు మంజూరు చేయడం జరిగిందని, ఇంకా రేషన్ కార్డులో అందని వారి దరఖాస్తు చేసుకుంటే కొత్త కార్డులు మంజూరు చేస్తామన్నారు. భవిష్యత్తులో గ్రామాలలో మరింత అభివృద్ధి కోసం నా వంతుగా ప్రభుత్వ సహాయ సహకారాలతో కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కురవ హనుమంతు మాజీ జడ్పీ చైర్మన్ బండారి భాస్కర్ జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ జంబు రామన్ గౌడు , మాజీ జెడ్పిటిసి రాజశేఖర్, మాజీ ఎంపీపీ విజయ్, అధికారులు , నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మౌలిక పనుల విస్తరణకై పనుల జాతర

### - ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి



**అడ్డాకుల, మేజర్ న్యూస్ :** తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం గ్రామీణాభివృద్ధి ఉపాధి కల్పన కోసం పల్లెల్లో మౌలిక వసతుల విస్తరణకై పనుల జాతర కార్యక్రమం ప్రారంభించిందని ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి అన్నారు. శుక్రవారం అడ్డాకులమండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పనుల జాతరలో భాగంగా 15 మంది లబ్ధిదారులకు స్వయం ఉపాధి కి సంబంధించిన ప్రొసీడింగ్స్ లను పంపిణీ చేసిన సందర్భంగా మాట్లాడారు. కార్యక్రమంలో అధికారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## వైభవంగా రుద్రహెూమం



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** శ్రావణమాస ఆఖరి శుక్రవారం పురస్కరించుకొని మండల కేంద్రంలోని నీలకంఠ స్వామి దేవాలయంలో జాంగ్ర సంఘం ఆధ్వర్యంలో రుద్రహెూమం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కొల్లూరు గ్రామ చింతల పూరి చిన్నయ్య స్వామి,మఠం పీఠాధిపతి నందీశ్వర స్వామికి పాదపూజ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి హైదరాబాద్,షాద్ నగర్,మహబూబ్ నగర్,కోస్గి,పరిగి,చౌదరి గూడెం, మొదలగు పట్టణాల నుంచి జాంగ్రకులస్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. అనంతరం పీఠాధిపతి నందీశ్వర స్వామి చేతుల మీదుగా దాతలకు,భక్తులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు.

## చేపల వేటకు వెళ్లి వ్యక్తి మృతి

**నవాబుపేట్ మేజర్ న్యూస్:** చేపల వేటకు వెళ్లిన వ్యక్తి మృతి చెందిన సంఘటన కాకర్జాల్ లో చోటుచేసుకుంది. ఎస్సై విక్రమ్ తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని కాకర్జాల్ గ్రామానికి చెందిన గుర్రంపల్లి చెన్నయ్య(37) గ్రామానికి చెందిన పెద్ద చెరువులో చేపల వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు చెరువులో మునిగి ఈనెల 21వ,తేదీన చనిపోయినట్లు భార్య స్వప్న శుక్రవారం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై విక్రమ్ తెలిపారు.

## పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలి. ఎంపీడీఓ



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** పాఠశాల పరిసరాలు ఎప్పుడు పరిశుభ్రంగా ఉండాలని ఎంపీడీవో జయరాం నాయక్ పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలను ఎంపీఓ గోవింద్ రెడ్డితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలం విద్యార్థులకు సీజనల్ వ్యాధులు ప్రభలే అవకాశం ఉన్నందున,పరిశుభ్రతపై నిర్లక్ష్యం వహించకుండా తగిన చర్యలు చేపట్టాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మయ్య,సిఆర్పి జనార్ధన్ ఉన్నారు.

## మతిస్థిమితం లేని మహిళ దాడిలో వృద్ధుడి మృతి

**ఊర్కొండ, మేజర్ న్యూస్:** మతిస్థిమితం లేని మహిళా దాడి చేయడంతో వృద్ధుడు మృతి చెందాడు. ఈ సంఘటన మండలంలోని రాంరెడ్డి పల్లి గ్రామంలో గురువారం రాత్రి చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం రాంరెడ్డి పల్లి గ్రామానికి చెందిన జమ్ముల లక్మి దేవమ్మ వివహితురాలు ఇద్దరు కుమారులు ఉన్నారు. మతిస్థిమితం సరిగా లేకపోవడంతో భర్త ఏడు, ఎనిమిది సంవత్సరాల క్రితం వదిలిపెట్టడంతో ఆమె తల్లి వద్దనే ఉంటూ జీవనం కొనసాగిస్తున్నది. ఆమె ఇద్దరు కుమారులు సైతం భర్త వద్దె హైదరాబాద్ లో నివసిస్తున్నారు. గురువారం రాత్రి గ్రామానికి చెందిన గుర్రంపల్లి రాములు (65) గ్రామ కావలి కారుడి (విఆర్ఏ) గా విధులు నిర్వహిస్తున్నారు. కిరాణం షాపు వద్దకు వెళ్లి మహిళా ఇంటి ముందర ఉన్నటువంటి రోడ్డు గుండా కాలినడకన వస్తున్న క్రమంలో మహిళ మాటలు కలిపి మాట్లాడుతూ వెంట తెచ్చుకున్న కట్టెతో తలపై బలంగా కొట్టడంతో తీవ్ర గాయం కావడం జరిగింది. కుటుంబ సభ్యులు వెంటనే కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తుండగా మృతి చెందినట్లు పేర్కొన్నారు. మృతుడి కుమారుడు కృష్ణయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎసై పేర్కొన్నారు. శుక్రవారం రోజు ఘటనా స్థలానికి కల్వకుర్తి డిఎస్పి వెంకటరెడ్డి, సీఐ నాగార్జున పరిశీలించారు అనంతరం నిందితురాలుని అదుపులో తీసుకొని విచారిస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## నల్లమల అప్పాయిపల్లి నుండి సినిమా రంగానికి బాలరాజు

### - మోతేవరి లవ్ స్టోరీ లో నటనకు విమర్శకుల చేత ప్రశంసలు
### - వెండితెర,బుల్లితెర రంగాలలో కళాకారుడిగా రాణింపు
### - అవకాశాలు అందిపుచ్చుకుని ముందుకు సాగుతున్న వైనం



**లింగాల, మేజర్ న్యూస్:** నేర్చుకోవాలని తపన లక్ష్యాన్ని సాధించాలని సంకల్పం ఉంటే పేదరికం అడ్డు ఆటంకం కాదని నిరూపిస్తూ వెండితెర, బుల్లితెరలలో నటుడిగా రాణిస్తూ ముందుకు సాగుతున్నాడు నల్లమల వాసి. ఓటిటి వేదికగా ఇటీవల విడుదలైన మోతేవరి లవ్ స్టోరీ వెబ్ సిరీస్ లో ప్రముఖ పాత్ర పోషిస్తూ తన నటన కౌశిల్యంతో మెప్పించారు చిరుత బాలరాజు. నాగర్ కర్నూల్ జిల్లా నల్లమల అటవీ ప్రాంతంలోని మారుమూల గిరిజన ప్రాంతమైన లింగాల మండలంలోని ఏజెన్సీ గ్రామమైన అప్పాయిపల్లి కి చెందిన చిరుత బక్కయ్య చిరుత లలితమ్మ దంపతులకు ఐదుగురు సంతానంలో బాలరాజు ఏకైక కుమారుడు. దురదృష్టవశాత్తు చిన్నప్పుడే తల్లిదండ్రులతో సహా ఓ చెల్లెల్ని కోల్పోయాడు బాలరాజు. సొంత ఊరైన అప్పాయిపల్లిలో ఏడవ తరగతి వరకు, మండల కేంద్రమైన లింగాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదివాడు. బల్మూరు మండలం కొండనాగుల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్, ప్రభుత్వ ఉమామహేశ్వర డిగ్రీ కళాశాలలో డిగ్రీ బీఎస్సీ ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించారు. చిన్నప్పటి నుంచి నటుడు అవ్వాలనే తన కలను సకారం చేసుకోవాలని హైదరాబాద్ కు మకాం మార్చి సినీ రంగ ప్రవేశానికై ప్రయత్నాలు మొదలుపెట్టాడు. సినిమా మీద ఫ్యాషన్ తో హైదరాబాద్ లో డైరెక్షన్, యాక్టింగ్ కోర్సు చేశాడు. నటుడిగా,దర్శకుడిగా నిరూపించుకోవాలని తపనతో అవకాశాల కోసం తిరగని స్టూడియో లేదు ఎక్కిన ఆఫీస్ మెట్లు లేవు. చివరకు అవకాశాన్ని అందిపుచ్చుకొని సినిమా,టివీ రంగాలలో నటుడిగా తన ప్రతిభను నిరూపించుకోవడంతో అతని దశ మారింది. వచ్చిన అవకాశాలను అందిపుచ్చుకుంటూ ముందుకు సాగాడు. కొన్ని సీరియల్స్ కి సెకండ్ యూనిట్ డైరెక్టర్ గాను కొన్ని మూవీస్ కి కోడైరెక్టర్ గా పనిచేశాడు. తనలో దాగివున్న ప్రతిభతో సినిమాల్లోను టీవీ సీరియల్లో నటించే అవకాశం దక్కింది. సినిమాల్లో ,టీవీ సీరియల్ లోను వరుసగా నటనను నిరూపించుకునే పాత్రలనూ పోషిస్తూ ఆయా రంగాలలో





ముందుకు సాగుతున్నారు. సినిమాల్లో చేసిన పాత్రలు తనను నటుడిగా మరో మెట్టు ఎక్కించింది. జీవితంలో అనేక ఒడిదుడుకులు ఎదుర్కొన్నప్పటికీ ఆత్మ విశ్వాసం సడలకుండా తన చిన్ననాటి కలైన నటుడిగా గుర్తింపు తెచ్చుకొంటూ విభిన్న పాత్రలను పోషిస్తున్నాడు. క్యారెక్టర్ ఆర్టిస్ట్ గా పని చేస్తూ పలువురి మన్ననలు పొందుతున్నారు. అల్లరే అల్లరి, సరదాగా కాసేపు, మిస్సమ్మ, ప్రతిఘటన, అత్తో అత్తమ్మ కూతురో,ప్రేమఎంత మధురం ,కొత్తగారెక్కలొచ్చేనా, చిన్ని, మామగారు,ఇలా ఎన్నో హిట్ సీరియల్స్ లో మంచి క్యారెక్టర్ ఆర్టిస్టుగా రాణిస్తున్నాడు. ప్లాంటమాన్ సినిమాలో హీరోయిన్ బావగా, త్వరలో విడుదల కాబోతున్న ఖేల్ ఖతం దర్వాజా బంద్ సినిమా లో అజయ్ గోష్, మురళీధర్ గౌడ్ లాంటి సీనియర్ ఆర్టిస్ట్ కాంబినేషన్ లో మంచి క్యారెక్టర్ చేశాడు. వెండి తెరకెక్కనున్న మారెమ్మ సినిమాలో ఒక మంచి క్యారెక్టర్ చేస్తున్నారు. ఈ మధ్య జీ5 లో స్ట్రీమింగ్ అవుతున్న మోతెవరి లవ్ స్టోరీ అనే సూపర్ డూపర్ హిట్ టాక్ తో దూసుకు పోతున్న వెబ్ సిరీస్ లో రాములు తాత లాంటి ఒక 70 ఏళ్ళ వృద్ధుడు రాములు తాత పాత్రని అద్భుతంగా పోషించి తన నటనతో విమర్శకుల చేత ప్రశంసలు అందుకున్నారు. మోతేవరి లవ్ స్టోరీ వెబ్ సిరీస్ వారం రోజుల్లోనే 50 మిలియన్ స్ట్రీమింగ్ మినట్స్ వ్యూవర్స్ అందుకని ట్రేడింగ్ లో నిలిచింది. సినిమాలపై మక్కువతో సినీ రంగం ప్రవేశం చేసి అందరి మెప్పు పొందుతు తాను పుట్టి పెరిగిన లింగాల మండలంలోని అప్పాయి పల్లి ప్రాంతానికి మంచి గుర్తింపు తీసుకుని వస్తూ అందరికి ఆదర్శప్రాయంగా నిలుస్తున్నాడు. చిరుత బాలరాజు వ్యవసాయ కుటుంబానికి చెందిన ముదిరాజ్ సామజిక వర్గానికి చెందిన వాడు. నల్లమలలోని మారుమూల ప్రాంతం నుంచి సినిమా రంగంలోకి ప్రవేశించిన చిరుత బాలరాజు నటుడిగా అలరిస్తున్నారు. మున్ముందు మరిన్ని అవకాశాలు అందిపుచ్చుకొని గొప్ప చిత్రాలలో, టీవీ సీరియల్ లో నటించి నల్లమల్ల ప్రాంతానికి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఈ ప్రాంత వాసులు కోరుకుంటున్నారు.

## షోయబుల్ల ఖాన్ స్ఫూర్తితో మతోన్మాద వ్యతిరేక పోరాటాలు - ఆవాజ్.



**గద్వాల టౌన్ మేజర్ న్యూస్:** ప్రముఖ లౌకికవాది,కవి, స్వాతంత్ర సమరయోధుడు షోయబుల్లాఖాన్ స్ఫూర్తితో మతోన్మాద వ్యతిరేక పోరాటాలు ముందుకు సాగించాలని రాష్ట్ర ఉపాధ్యక్షులు అతికూర్ రెహమాన్ ప్రజలకు పిలుపునిచ్చారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని స్థానిక సిపిఎం జిల్లా కార్యాలయంలో షోయబుల్ల ఖాన్ 77 వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నిజాం అనుసరిస్తున్న మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా,జరుగుతున్న అన్యాయాలను అక్రమాలను ప్రజలకు తన పత్రిక ద్వారా వెల్లడించిన లౌకికవాది షోయబుల్ల ఖాన్ అని అన్నారు. నాటి మతోన్మాదులు చేస్తున్న విభజన విద్వేష రాజకీయాలకు వ్యతిరేకంగా తన కలం ద్వారా యావత్ తెలంగాణ సమాజాన్ని చైతన్యపరిచిన గొప్ప వ్యక్తి షాయబుల్ల ఖాన్ అని కొనియాడారు. ఈ సందర్భంగా ప్రముఖ న్యాయవాది మధుసూదన్ బాబు,సీఐటీయు జిల్లా అధ్యక్షులు ఏ. వెంకటస్వామి మాట్లాడుతూ... నాటి నిజాం నవాబు షోయబుల్లా ఖాన్ గారి పత్రికలను నిషేధించినప్పటికీ, నిర్బంధాలు విధించినప్పటికి, భయపడకుండా తెలంగాణ సాయుధ రైతంగ పోరాటానికి దేశ స్వాతంత్రోద్యమానికి సంబంధించి అవిశ్రాంతంగా రచనలు చేశారని తెలిపారు. నిజాం రజాకార్లకు వ్యతిరేకంగా రచనల ద్వారా తెలంగాణ సమాజాన్ని జాగృతం చేసినందుకుగాను నాటి నిజం నవాబుల గుండాలు ఆయన కుడి చేతిని నరికి వేశారని అన్నారు. బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత లౌకికవాదులను ప్రశ్నించే శక్తులను ఓర్వలేక భౌతిక దాడులకు పాల్పడుతున్నారని, దేశంలోని వివిధ రాష్ట్రాల్లో జరుగుతున్న అన్యాయాలను అక్రమాలను వాస్తవ రూపంలోకి దాల్చిన అనేక పుస్తకాలను కేంద్ర ప్రభుత్వం నిషేధించిందని విమర్శించారు. షోయబుల్లా ఖాన్ స్ఫూర్తితో వాస్తవంశాలను సమాజానికి చెప్పడం కోసం మతోన్మాదానికి వ్యతిరేకంగా, పత్రికా స్వేచ్ఛకు అండగా, ప్రజలందరికీ తెలియజేయడం కోసం నిరంతరం పోరాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆవాజ్ జిల్లా కన్వీనర్ రెహమతుల్ల,కూతుబ్, సీఐటీయు జిల్లా కార్యదర్శి వివి నరసింహ, ఉప్పేర్ నరసింహ కూతుబ్, సాదుతుళ్ళ,టవర్ మబ్బుల్ వీవోఏ ల సంఘం జిల్లా అధ్యక్షుడు డ్యాం అంజి, గద్వాల దరూర్ కేటీ దొడ్డి మండలాల అధ్యక్షులు తిమ్మప్ప, శ్రీనివాస్, తిరుమలేష్,భీమేష్ సీతారాం భాస్కర్ తిమ్మప్ప తదితరులు పాల్గొన్నారు.

## పల్లెల ప్రగతికి''పనుల జాతర-2025 - ఏఎంసీ చైర్మన్ హరలింగం



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** తెలంగాణ పంచాయతీ రాజ్,గ్రామీణ అభివృద్ధి శాఖల ఆధ్వర్యంలో పనుల 'జాతర-2025 కార్యక్రమం మండల కేంద్రంలో శుక్రవారం ఏఎంసీ చైర్మన్ హరలింగం,ఎంపీడీవో జయరాం నాయక్, తహసిల్దార్ శ్రీనివాస్,ఎంపీఓ గోవింద్ రెడ్డిలు సీసీ రోడ్డు పనులకు పూజా కార్యక్రమాలు నిర్వహించి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏఎంసీ చైర్మన్ హరలింగం మాట్లాడుతూ పల్లెల ప్రగతికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమమే పనుల జాతర-2025 అని,గత ఏడాది నిర్వహించిన పనులను మంత్రులు శాసనసభ్యులు ప్రారంభోత్సవాలు చేశారని,ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో పనుల జాతర కింద చేపట్టిన పనులకు శంకుస్థాపన చేశారని,గ్రామాలలో ప్రజలకు ఉపాధి కల్పనతో పాటు ప్రగతి సాధించేందుకు పనుల జాతర ముఖ్య ఉద్దేశమని,స్వచ్ఛభారత్ మిషన్ పంచాయతీరాజ్ ఇంజనీరింగ్, గ్రామీణ మంచినీటి సరఫరా వంటి కీలక విభాగాలలో ప్రజలకు ప్రత్యక్షంగా ప్రయోజనం చేకూర్చడం, గ్రామాలల్లో జీవన ప్రమాణాలు మెరుగుపరచుట ఉపాధి అవకాశాల కల్పనకు జల సంరక్షణ వ్యవసాయ అభివృద్ధికి ఈ కార్యక్రమం ఎంతగానో దోదపడుతుందని, ప్రజా సమస్యల పరిష్కారానికి పనుల జాతర ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని,గ్రామాలలో ఈ కార్యక్రమంలో రాజకీయాలకతీతంగా అందరూ పాల్గొని గ్రామాలను అభివృద్ధి చేసుకుందామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు,భూపాల్ రెడ్డి, కొండల్, పురుషోత్తం రెడ్డి, నీలకంఠ, సత్యం, బాలు, నరసింహులు, ఆనంద్, యాదయ్య, గోపాల్, పంచాయతీ కార్యదర్శి నరేష్,కారోబార్ లక్ష్మయ్య,ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నేడు ఉపాధి హామీ సామాజిక సమావేశం దేవరకద్ర ఎంపీడీవో శ్రీనివాసరావు



**దేవరకద్ర.మేజర్ న్యూస్ :** మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీ శనివారం నాడు 9. గంటలకు మండల ప్రజా పరిషత్ కార్యాలయం దగ్గర ప్రజా వేదిక 14వ రౌండ్ సమావేశం ఏర్పాటు జరిగిందని ఎంపీడీవో శ్రీనివాసరావు శుక్రవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. జనవరి 1 4 2024. నుండి 31 .3.2025 కాలానికి సంబంధించిన 14రౌండ్ సమావేశం అన్ని గ్రామాలకు సంబంధించిన ఈ సామర్లకోషానికి అధికారులు ప్రజాప్రతినిలో హాజరు కావాలని అలాగే టెక్నికల్ అసిస్టెంట్లు ఫీల్డ్ అసిస్టెంట్లు విధిగా హాజరు కావాలని ఆయన కోరారు.

## బిజెపి మండల శాఖ సన్నాహక సమావేశం



**ఊట్కూర్ మేజర్ న్యూస్ :** బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశం శుక్రవారం ఉట్కూర్ మండల కేంద్రంలో జరిగింది. మండల అధ్యక్షులు చంద్రశేఖర్ గౌడ్ మాట్లాడుతూ, రాబోయే ఎన్నికల్లో బిజెపి విజయం సాధించేందుకు గ్రామాల వారీగా ప్రణాళికలు రూపొందించినట్లు తెలిపారు. ప్రతి గ్రామానికి ప్రత్యేక ఇన్‌చార్జ్‌లు, శక్తి కేంద్ర ఇన్‌చార్జ్‌లను నియమించామని చెప్పారు. ఎన్నికలు ఎప్పుడొచ్చినా పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని సూచించారు. ఈ సమావేశంలో వాణిజ్య సెల్ కన్వీనర్ కృష్ణయ్య గౌడ్, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు భరత్, ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి గోపాల్, మాజీ ఎంపిటిసి హనుమంతు, సీనియర్ నాయకులు ఆశప్ప, లక్ష్మణ్, వెంకటయ్య, ఆంజనేయులు గౌడ్, రణవీర్, రోషనప్ప, రమేష్, అశోక్, భీమిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమి పూజ



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని లక్ష్మీపూర్ గ్రామంలో నూతన ఇందిరమ్మ ఇంటి భూమి పూజ కార్యక్రమం చేపట్టారు. ప్రజా ప్రభుత్వం లో పేదలకు నూతన ఇండ్లు మంజూరు అయి నిర్మాణం చేపట్టడం చాలా సంతోషంగా ఉందని లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు.ఇట్టి కార్యక్రమం లో ఎం. పి. డి. ఓ. సాయిలక్ష్మి, హార్టికల్చర్ జిల్లా అధికారి సాయిబాబా,ఎంపీవో, స్పెషల్ ఆఫీసర్ శ్రీధర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి కళావతి గ్రామ నాయకులు రవీందర్ రెడ్డి, భగవంతు, గోవింద్ రెడ్డి, సురేందర్ రెడ్డి, సదానందం, కిష్టా రెడ్డి,గురుమూర్తి, శ్రీనివాస్, మండల నాయకులు ఖాజా, ఆనంద్, మాణిక్యప్ప, వెంకటేష్, మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మక్తల్ గణేష్ మార్గ్ ను పరిశీలించిన: అధికారుల బృందం



**మక్తల్ మేజర్ న్యూస్ :** రాబోయే గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా శుక్రవారం రోజు మక్తల్ పోలీస్ అధికారులు సీఐ రామ్ లాల్, యస్ ఐ వై.భాగ్యలక్ష్మి రెడ్డి, యంఆర్ఓ, యంపిడిఓ, మున్సిపల్, విద్యుత్,అధికారుల బృందం మక్తల్ గణేష్ మార్గ్ ను పరిశీలించి ఆ మార్గంలో ముందస్తు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి చర్చించారు.గణేష్ విగ్రహాలు వెళ్లే రూట్ లో మొదటగా అంబేద్కర్ చౌరస్తా,ఆజాద్ నగర్, కర్ని రోడ్, బాపన్ గేరీ, వాకిటి గేరి,యాదవ్ నగర్, మారుతి నగర్, నల్లజానమ్మ టెంపుల్, మినీ ట్యాంక్ బండ్ వరకు విద్యుత్ వైర్లు,కేబుల్ వైర్లు,ఇంటర్నెట్ వైర్లు,చెట్ల కొమ్మలు అడ్డు రాకుండా వాటిని తొలగించాలని రోడ్డుపై గుంతలను ప్యాచ్ వర్క్ చేయాలని సిఐ రామ్ లాల్ తెలిపారు. అలాగే గణేష్ విగ్రహాలు నిమజ్జనం చేసే సమయంలో ప్రార్థన మందిరాల వద్ద తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలు, బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం మినీ ట్యాంక్ బండ్ దగ్గర బ్యారి కేట్స్ ఏర్పాట్లు, చెరువు చుట్టూ క్లీనింగ్, క్రేన్, లైటింగ్ ఏర్పాటు తదితర విషయాల గురించి చర్చించి పై అధికారులకు తెలిపి ముందస్తు అన్నీ చర్యలు తీసుకోవడం జరుగుతుందని అధికారులు తెలిపారు.

### పెద్దకొత్తపల్లి మండలంలో బీజేపీ నాయకుల ముందస్తు అరెస్ట్



**పెద్దకొత్తపల్లి. మేజర్ న్యూస్:** మండల కేంద్రంలో బీజేపీ నాయకులను శుక్రవారం స్థానిక పోలీసులు సచివాలయం ముట్టడి సందర్భంగా అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు దేశమోనీ పరశు రాముడు ఈ అరెస్టులను తీవ్రంగా ఖండించారు. అరెస్టయిన వారిలో జిల్లా కార్యదర్శి బెల్లి తిరుమల్ యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి గడ్డమీది రాముడు, బీజేవైఎమ్ మండల అధ్యక్షుడు అమ్మపల్లి మల్లేష్, కిసాన్ మోర్చా నాయకులు కోట్ల సుధాకర్ రావు, రాజులు, శ్రీశైలం, నవీన్ ఉన్నారు.

### తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ఎంపీలు మల్లు రవి ధర్నా ఆందోళన చేస్తేనే 50 వేల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేశారు తెలకపల్లి మండల యువ నాయకులు కొమ్ము ఎల్ల స్వామి



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** రాష్ట్రానికి హక్కుగా రావాల్సిన 9.80 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను ఇవ్వకుండా కుట్ర చేస్తూ కేవలం 5.32 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను మాత్రమే సరఫరా చేసి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఇబ్బందులకు గురి చేయడమే కేంద్ర బిజెపి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని కాంగ్రెస్ యువ నాయకులు కొమ్మ ఎల్లస్వామి ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రము నుంచి గెలిచిన బిజెపి పార్టీ ఎంపీలు 8మంది, ఇద్దరు కేంద్ర మంత్రులు, 8 మంది ఎమ్మెల్యేలు ఉన్నా తెలంగాణ రైతులు యూరియా కోసం హరిగోసలు పడుతుంటే మీ కండ్లకు కనబడటం లేదా.. అని ప్రశ్నించారు. పార్లమెంట్ ఆవరణలో తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలు ధర్నా ఆందోళన నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యుడు క్రమశిక్షణ కమిటీ నెంబర్ మల్లురవి వారితో కాంగ్రెస్ పార్టీ ఎంపీలు చేస్తేనే 50 వేల మెట్రిక్ టన్నుల యూరియాను తక్షణమే సరఫరా చేస్తాం అని కేంద్ర ప్రభుత్వం ప్రకటించినందని గుర్తు చేశారు. వెంటనే తెలంగాణకు యూరియా కొరత లేకుండా కేంద్ర ప్రభుత్వం చూడాలని డిమాండ్ చేశారు.

### గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి భూమి పూజ



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఆశన్ పల్లి గ్రామం లో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పనుల జాతర కార్యక్రమం లో భాగంగా నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం చేపట్టారు.ఇట్టి కార్యక్రమం లో అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, హార్టికల్చర్ జిల్లా అధికారి సాయిబాబా, ఎంపీడీఓ సాయిలక్ష్మీ, స్పెషల్ ఆఫీసర్ శ్రీధర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి కళావతి, మండల నాయకులు ఖాజా, ఆనంద్, వెంకటేష్, మాణిక్యప్ప గ్రామ నాయకులు రవీందర్ రెడ్డి, గోవింద్ రెడ్డి, సురేందర్ రెడ్డి, సదానందం,భగవంతు, గోపాల్, నారాయణ రెడ్డి గ్రామ ప్రజలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

### వర్షాలతో నష్టపోయిన రైతులకు పరిహారం ఇవ్వాలని తాసిల్దారు శ్రీనివాసులకు బిజెపి నాయకుల వినతి పత్రం



**పెద్దకొత్తపల్లి. మేజర్ న్యూస్:** మండలంలో వారం రోజులుగా కురిసిన భారీ వర్షాలతో పలు గ్రామాల్లో పంటలు నీటమునిగి రైతులు తీవ్రంగా నష్టపోయారని బీజేపీ మండల నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు పెద్దకొత్తపల్లి తహసీల్దార్ కి వినతిపత్రాన్ని అందజేసి, రైతులకు తక్షణమే పరిహారం చెల్లించాలని వారు డిమాండ్ చేశారు.రైతులు అధిక ఖర్చుతో సాగు చేసిన పంటలు వర్షాలతో పూర్తిగా నష్టపోయినా, వారిని పరామర్శించేందుకు బాధ్యతగల ప్రజా ప్రతినిధులు ముందుకు రాలేదని బీజేపీ మండల నాయకులు విమర్శించారు. రైతులకు భరోసా కల్పించాల్సింది అధికార యంత్రాంగమేనని, ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని వారు కోరారు. మండల వ్యాప్తంగా నష్టపోయిన పంటలను అధికారులు క్షేత్రస్థాయిలో అంచనా వేసి, ప్రతి రైతుకు న్యాయం జరిగేలా తక్షణ పరిహారం అందజేయాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. రైతుల పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ఆలస్యం చేయకుండా సహాయం అందించాలని విజ్ఞప్తి చేశారు. రైతులకు ప్రభుత్వం తక్షణమే సహాయం చేయకపోతే తీవ్ర ఆందోళన కార్యక్రమాలు చేపట్టాల్సి వస్తుందని బీజేపీ నాయకులు హెచ్చరించారు.

### శ్రీ మాతా గంగాభవాని ఆలయానికి పవిత్ర జలాలతో జలాభిషేకం. గంగమ్మ ..సల్లంగా చూడవమ్మ



**చిన్న చింతకుంట, మేజర్ న్యూస్ :** ముదిరాజుల కుల దేవతైన శ్రీ మాతా గంగాభవాని కి పవిత్ర జలాలతో జలాభిషేకం అత్యంత వైభవంగా జరిగింది.ప్రతి ఏటా శ్రావణమాసం చివరి శుక్రవారం రోజున కృష్ణా నది నుంచి పవిత్ర జలాలకు పూజలు నిర్వహించి అనంతరం గ్రామ సమీపంలోకి రాగానే ముదిరాజు కులస్తులు మహిళలు మంగళహారతులతో, బ్యాండ్ మేళాలు, భజన కీర్తనలతో ఘన స్వాగతం పలుకుతూ పురవీధుల గుండా అడుగడుగున భజన కీర్తనలు, మహిళల బొడ్డెమ్మలతో పవిత్ర జనాల శోభయాత్ర కొనసాగింది .అక్కడినుంచి శ్రీ మాతా గంగాభవాని ఆలయానికి పవిత్ర జలాలను చేర్చి అక్కడ అమ్మవారి విగ్రహానికి పవిత్ర జలాలతో వేద పండితులు అభిషేకం నిర్వహించారు. అమ్మవారికి వెండి ఆభరణాలు అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముదిరాజు కులస్తులు పంటలు సమృద్ధిగా పండి అందరూ ఆరోగ్యంగా జీవించేలా దీవించాలని గంగమ్మ ..సల్లంగా చూడాలమ్మ అంటూ అమ్మవారిని వేడుకున్నారు.అనంతరం భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు.

### ఘనంగా మలిదశ ఉద్యమ నాయకుడుగాడిల ప్రశాంత్ జన్మదిన వేడుకలు ప్రముఖుల అభినందనల వెల్లువ



**కొత్తకోట రూరల్ మేజర్ న్యూస్:** కొత్తకోట మున్సిపాలిటీ పట్టణానికి చెందిన తెలంగాణ మలిదశ ఉద్యమ నాయకుడు శ్రీ వెంకటేశ్వర విద్యా కమిటీ కార్యవర్గ సభ్యుడైన గాడిల ప్రశాంత్ జన్మదిన వేడుకలు కొత్తకోట చౌరస్తాలో ఘనంగా నిర్వహించారు. దేవరకద్ర నియోజకవర్గం బి ఆర్ యస్ నాయకులు, అఖిలపక్ష నాయకులు ఉద్యమ నాయకులకు శుభాకాంక్షలు వెల్లువెత్తాయి పలువురు నాయకులు సేవతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమం శ్రీ వెంకటేశ్వర విద్యా కమిటీ చైర్మన్ గంగాధర్ మరియు ప్రధాన కార్యదర్శి బోయెజ్, మరియు కోశాధికారి అయిన శ్యాంసుందర్ రెడ్డి, ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగినది. ఈ సన్మాన కార్యక్రమంలో వెంకటేశ్వర విద్యా కమిటీ గౌరవ అధ్యక్షులు వామన్ గౌడ్, మాజీ సి డి సి చైర్మన్ బీసం చెన్నకేశవరెడ్డి, మాజీ సి డి సి చైర్మన్ జగన్మోహన్ రెడ్డి , మాజీ కౌన్సిలర్ భరత్ భూషణ్ , అడ్వకేట్ రాములు యాదవ్ , శివ రాములు ,ఆర్ సాయిరాం , కే మాధవ రెడ్డి , పసుపుల నెహ్రూ గారు నాటావెల్లి మాజీ సర్పంచ్ ఎద్దుల నాగేష్ పాల్గొన్నారు.

### ఆరోగ్యప కేంద్రాన్ని గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండలం బుద్ధారం గ్రామంలో నూతనంగా నిర్మించిన ఆరోగ్య ఉప కేంద్రాన్ని వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి ప్రారంభించారు అదేవిధంగా మండల పరిధిలోని చాకల్ పల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించారు ఇచ్చారు సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇందిరమ్మ ఇల్లు రేషన్ కార్డులు అన్న బియ్యం పంపిణీ గ్రామాల్లో ప్రతి ఒక్కరికి ఉచిత విద్యుత్తు మహిళల కు వడ్డీలేని రుణాలు వంటి అనేక పథకాలు చేపట్టడంతో గ్రామాల్లో నేడు పండుగ వాతావరణం నెలకొందని ఎమ్మెల్యే అన్నారు ఈ కార్యక్రమంలో ఉమ్మడి మండలాల ఇన్చార్జి సత్య శి లారెడ్డి తో పాటు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## క్రీడలు మానసిక,శారీరక దార్ఢ్యాన్ని పెంచుతాయి -డీఎస్పీ లింగయ్య



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్‌న్యూస్:** క్రీడలు మానసిక శారీరక దారుఢ్యం పెంచుతాయని నారాయణపేట డిఎస్పీ ఎన్.లింగయ్య అన్నారు.శుక్రవారం నారాయణపేట జిల్లా మినీ స్టేడియంలో నిర్వహించిన జిల్లాస్థాయి జూనియర్స్ అథ్లెటిక్స్ పోటీలను డిఎస్పి లింగయ్య ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు క్రీడాకారులు ప్రతిరోజు క్రీడలలో పాల్గొనడం వలన మంచి ఆరోగ్యం లభిస్తుందని అలాగే ఉద్యోగ అవకాశాల్లో రెండు శాతం రిజర్వేషన్ వర్తిస్తుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ చదువుతోపాటు క్రీడలకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలని తెలియజేశారు. ఈ పోటీలలో అండర్ 14, అండర్ 16, అండర్ 18, అండర్ 20 వయస్సు విభాగాలలో దాదాపు జిల్లా నలుమూలల నుంచి 300 మంది క్రీడాకారులు పాల్గొన్నారని, ఇందులో గెలుపొందిన క్రీడాకారులు ఈనెల 30 31 తేదీలలో మహబూబ్నగర్ లోని పాలమూరు యూనివర్సిటీలో జరగబోయే రాష్ట్ర స్థాయి జూనియర్స్ అథ్లెటిక్స్ పోటీలలో పాల్గొంటారని అథ్లెటిక్స్ అసోసియేషన్ సెక్రెటరీ రమణ తెలిపారు. ఈకార్యక్రమంలో ఏ ఈ ధర్మరాజు గ్రౌండ్ కాంట్రాక్టర్ బాలకృష్ణ రూప బీరప్ప అథ్లెటిక్ కోచ్ భరత్ గణేష్ సరిత నవీన్ వేదాంతి హేమ అజయ్ మహేష్ భాను ప్రసాద్ విజయ్ శ్రీకాంత్ పాల్గొన్నారు.

## కేజీబీవీ యస్ఓ లత సస్పెన్షన్

**పెద్దకొత్తపల్లి. మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో యస్ఓగా విధులు నిర్వహిస్తున్న లతను డీఈఓ రమేష్‌కుమార్ శుక్రవారం సస్పెండ్ చేశారు. ముక్కిడిగుండం గ్రామానికి చెందిన భరత్‌కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు విచారణ జరిపిన అధికారులు సమర్పించిన నివేదిక ఆధారంగా ఈ నిర్ణయం తీసుకున్నారు. మెనూ ప్రకారం భోజనం అందించకపోవడం, విధుల పట్ల నిర్లక్ష్యం వహించడం వంటి కారణాలతో సస్పెన్షన్ ఆర్డర్ జారీ చేసినట్లు అధికారిక సమాచారం.

### హనుమాన్ ఆలయానికి బీరువాను అందించిన రిటైర్డు ఏ ఎస్ ఓ



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని వత్తుగుండ్ల గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు సామాజిక సేవ కార్యకర్త రిటైర్డు ఏ ఎస్ ఓ మిదింటి వెంకట్ రెడ్డి శుక్రవారం గ్రామ హనుమాన్ ఆలయానికి స్వచ్ఛందంగా ఆలయ సామాన్లు బద్రపర్చుకోవడానికి దాదపు 10 వెలు విలువగా బీరువాను అందజేశారని గ్రామ యువనయకులు కోతి విజయ్ కుమార్ ఒక ప్రకటన లో తెలిపారు.

## నేడు ఊట్కూర్‌లో విద్యుత్ అంతరాయం

**ఊట్కూర్, మేజర్ న్యూస్ :** ఊట్కూర్ మండలంలో నేడు విద్యుత్ సరఫరా తాత్కాలికంగా నిలిపివేయనున్నట్లు విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. 132 కేవీ లైన్ను మరమ్మత్తు పనులు చేపడుతున్నందున ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పవర్ కట్ అమలు చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలందరూ సహకరించాలని, వినియోగదారులు అసౌకర్యం లేకుండా ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని విద్యుత్ సిబ్బంది సూచించారు

## సిపిఎస్ విధానం రద్దు చేయాలి: ప్రభుత్వం హామీ నిలబెట్టుకోవలి



**ధన్వాడ మేజర్ న్యూస్ :** ఉద్యోగ ఉపాధ్యాయుల పాలిట శాపంగా మారిన సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు పరచలని కోరారు. పెండింగ్ బిల్లులను చెల్లించాలని, నూతన పిఆర్సి ప్రకటించాలని కోరారు. ప్రభుత్వం చొరవ తీసుకొని పదోన్నతుల ప్రక్రియ కొనసాగించడం పట్ల ప్రభుత్వం కు ధన్యవాదములు తెలిపారు. పదోన్నతుల వలన ప్రాథమిక పాఠశాల లో ఏర్పడే ఖాళీల లో వెంటనే అకాడమిక్ ఇన్స్ట్రక్టర్ ల ను నియమించాహలని డిమాండ్ చేశారు.అనంతరం జడ్.పి.హెచ్.ఎస్ ఉర్దూ మీడియం ధన్వాడ, జడ్.పి.హెచ్.ఎస్ గర్ల్స్, బాయ్స్ ధన్వాడ లలో మహాధర్నా పోస్టర్ ను ఆవిష్కరణ చేశారు. ధన్వాడ మండలానికి నియామకమైన గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షులు కె. కిష్టయ్య, ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్, అధ్యక్షులు బాలరాజ్, జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాస్, ఎంఈఓ గాయత్రి, జిహెచ్ఎం ప్రదీప్ కుమార్, శోభరాణి, సుభాషిణి, తులీసమ్మ, గంగమ్మ, ఆయా పాఠశాల ల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# పనుల జాతర



**కృష్ణ మేజర్ న్యూస్ :** మండలంలోని ఖాన్ దొడ్డి లో పంచాయతీ కార్యదర్శి శివరాజ్ ఆధ్వర్యంలో పనుల జాతర గ్రామ సభ కార్యక్రమం నిర్వహించారు. ఆనంతరం ఇంచార్జీ ఎంపీడీవో విజయలక్ష్మి పాల్గొన్నారు. పనుల జాతర కార్యక్రమం గురించి వివరిస్తూ గ్రామ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని తెలిపారు. అదేవిధంగా గ్రామానికి మంత్రి వాకిటి శ్రీహరి, జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ కృషి మేరకు నూతన అంగన్వాడి భవనం మంజూరు అయిన్నట్లు ఇంచార్జీ ఎంపీడీవో పేర్కొన్ని వారికి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. గ్రామస్తులు ఇంచార్జీ ఎంపీడీవో ను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జయలక్ష్మి తిప్పయ్య,మాజీ ఉప సర్పంచ్ అశోక్, శ్రీనివాసులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.రాఘవేంద్ర, కృష్ణ,అంగన్వాడి టీచర్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## చారకొండ లో ఘనంగా పోచమ్మ అమ్మవారి బోనాలు



**చారకొండ: మేజర్ న్యూస్:** మండలంలోని పోచమ్మ అమ్మవారి బోనాలు ఘనంగా నిర్వహించారు. గ్రామ ప్రజలందరు గ్రామ దేవతల దేవాలయాలను అందంగా అలంకరించి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలో మహిళలందరూ ఉపవాసం ఉండి అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా సాయంత్రం మహిళలు, ఆడపడుచులు గ్రామ వీధుల్లో బోనాలు ఎత్తుకొని ఊరే గింపుగా బయలుదేరి డప్పు చప్పులతో నృత్యలు చేస్తూ దీప, దూపనై వేద్యాలు సమర్పించి, కోరిన కోర్కెలు తీర్చాలని అమ్మ వారికి మొక్కులు సమర్పించుకున్నారు. ఈ వేడుకల్లో భక్తులు, గ్రామప్రజలు, పలువురు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని పోచమ్మ అమ్మవారికి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పంటలు సమృద్ధిగా పండాలని, ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు. అంతక ముందు గ్రామప్రజలు. గ్రామదేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అచ్చంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండె వెంకట్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జమ్మికింది బాలరాం గౌడ్,మాజీ ఎంపీటీసీ గ్యార లక్ష్మన్, ధర్మ సమాజ్ పార్టీ మండల అధ్యక్షుడు చంద్రశేఖర్ మహారాజ్ , కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు లక్ష్మయ్య, జెసిబి వెంకటయ్య గౌడ్, చారకొండ లక్ష్మణ్,చారకొండ విజయ్, నల్ల కిరణ్, గ్రామపెద్దలు, మహిళలు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను చేసేందుకే పనుల జాతర



**ధన్వాడ మేజర్ న్యూస్ :** పనుల జాతర - 2025 కార్యక్రమాన్ని ధన్వాడలో అట్టహాసంగా ప్రారంభించిన జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్. వివిధ రకాల అభివృద్ధి పనుల కోసమే రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పనుల జాతర కార్యక్రమాన్ని చేపట్టిందని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు. శుక్రవారం ధన్వాడ మండల కేంద్రంలో పనుల జాతర కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. ముందుగా ధన్వాడ గ్రామ పంచాయతీ కార్యాలయానికి సమీపంలో రూ.12 లక్షల వ్యయంతో చేపట్టే అంగన్ వాడీ భవన నిర్మాణానికి కలెక్టర్ సిక్తా పట్నాయక్ మార్కెట్ చైర్మన్ శివారెడ్డి, సింగిల్ విండో చైర్మెన్ వెంకట్రామ రెడ్డి, డీఆర్ డీ ఏ మొగులప్ప, జిల్లా పంచాయతీ అధికారి సుధాకర్ రెడ్డి తో కలిసి భూమి పూజ చేశారు. అలాగే ధన్వాడ ప్రధాన రహదారికి పక్కన గల ప్రభుత్వ స్థలంలో రూ. 3 లక్షల నిధులతో నిర్మించే సామూహిక మరుగుదొడ్ల నిర్మాణానికి సైతం భూమి పూజ చేశారు. అనంతరం నారాయణ పేట మండలంలోని లింగం పల్లి గ్రామంలో ప్రాథమిక పాఠశాల ఆవరణలో 12 లక్షలతో అంగన్ వాడీ భవన నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ. పనుల జాతర కార్యక్రమంలో భాగంగా ఉపాధి హామీ పథకం స్వచ్ఛ భారత్ మిషన్, పీ.ఆర్) కు సంబంధించిన రూ.17.51 కోట్ల నిధులతో జిల్లాలో 2190 చేపట్టడం జరుగుతుందన్నారు. అభివృద్ధి పనులలో భాగంగా రైతులకు క్యాటిల్ షెడ్ నిర్మాణాలు, ఇంకుడు గుంతల నిర్మాణం, నీటి సంరక్షణ కార్యక్రమాలు, అదేవిధంగా వ్యక్తిగత పనుల కింద పౌల్ట్రీ షెడ్లు, నాడెపు కంపోస్ట్ పిట్లు, అజోల్ల పెంపకం, ల్యాండ్ డెవలప్మెంట్, హార్టికల్చర్ ప్లాంటేషన్, టాయిలెట్ నిర్మాణాలు మొదలైన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. వాటిని గ్రామ ప్రజలు పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కాగా లింగంపల్లి గ్రామ ప్రాథమిక పాఠశాల ఒకే ఒక్క ఉపాధ్యాయురాలితో కొనసాగుతోందని స్వయంగా సదరు ఉపాధ్యాయురాలే జిల్లా కలెక్టర్ కు విన్నవించారు. స్పందించిన కలెక్టర్ డీఈఓ తో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తాననీ తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సింధూజ,ఎం పి డి ఓ లు వెంకటేశ్వర్ రెడ్డి, సుదర్శన్, ఎం పి ఓ, ఏ పి ఓ, స్థానిక ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఊట్కూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామసభ %-% పనుల ప్రారంభోత్సవం, సన్మానాలు



**ఊట్కూర్, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో శుక్రవారం గ్రామసభ కార్యక్రమం విజయవంతంగా జరిగింది. ఈ సందర్భంగా పనుల జాతర%-%2025 లో భాగంగా చేపట్టే పనుల ప్రారంభోత్సవం, కొత్త పనుల భూమిపూజ నిర్వహించారు. గ్రామపంచాయతీ సిబ్బందిలో ఉత్తమ సేవా పురస్కారం కింద వెంకటప్ప, చంద్రమ్మ, రోషనప్పలను ఎంపీడీవో ధనుంజయ్ గౌడ్ ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "గ్రామాభివృద్ధికి ప్రతి ఒక్కరి భాగస్వామ్యం అవసరం. పారదర్శకంగా పనులు జరగడానికి అధికారులు, ప్రజాప్రతినిధులు కలసి పనిచేయాలి. గ్రామస్థాయిలో ప్రాధాన్యత ఉన్న పనులకు ప్రాధాన్యం ఇవ్వాలి. శుభ్రత, మౌలిక వసతులు, తాగునీటి సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టాలి. సిబ్బంది అంకితభావంతో పనిచేస్తే ప్రభుత్వ సంకల్పం నెరవేరుతుంది" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు, కాంగ్రెస్ నాయకులు మాజీ జెడ్పిటిసి సూర్యప్రకాశ్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు విగ్నేశ్వర్ రెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కోరం మహేష్ రెడ్డి, టౌన్ అధ్యక్షులు కొక్కు లింగం, మైనార్టీ మండల అధ్యక్షుడు జలాల్, నాయకులు కొక్కు శంకర్, నరేష్, అజీమ్, అంజాద్, రవి, అశోక్, పంచాయతీ సిబ్బంది పోలప్ప, కనకప్ప, దితరులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 1 న మహాదర్నను విజయవంతం చేయండి



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ ( పి ఆర్ టి యు ) రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో పెన్షన్ విద్రోహ దినముగా సెప్టెంబర్ 1 న ఇందిరా పార్క్ దగ్గర తలపెట్టిన మహా ధర్నాను విజయవంతం చేయవలసిందిగా కోరుతూ,భారీ సంఖ్యలో వివిధ జిల్లాల నుండి ఉపాధ్యాయులు సిపిఎస్ ఉద్యోగులు పాల్గొని మహాధర్నాను విజయవంతం చేయాలని రాష్ట్ర అసోసియేట్ పి ఆర్ టి యు ఏ. శంభులింగం పిలుపునిచ్చారు. ఉద్యోగుల పాలిట శాపముగా మారిన మహమ్మారి సిపిఎస్ అంతం పి ఆర్ టి యు పంతం తగ్గేదే లేదు అంటూ పోరాటానికి సిద్ధమవ్వాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వము మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా సిపిఎస్ రద్దు చేయాలని కోరారు. ఈ 20 నెలల కాలంలో సిపిఎస్ గురించి రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు.ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ఖమ్మం పర్యటనలో అధికారంలోకి రాగానే సిపిఎస్ రద్దు చేస్తామన్నారు.అదేవిధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా వరంగల్ సభలో సిపిఎస్ రద్దు చేస్తామని ప్రజాసభలో చెప్పినారు.ఆనాటి మాటలు ఏమైనవని అన్నారు.అధికారంలోకి రాగానే మర్చిపోయారా ఉద్యోగులు అంటే మీకు చులకన ఇక ముందు పోరాటం ఉధృతం చేస్తామని ప్రజా ప్రతినిధులను శాసనసభ్యులను తిరుగనివ్వకుండా అడ్డుకుంటాం అని గట్టిగా హెచ్చరించారు.

## రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పనుల జాతరలో లబ్ధిదారులకు స్వయం ఉపాధి

### - కాగ్రెస్ పార్టీ యువనాయకుడు : జోగి రాజు



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని లోకుర్తి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న పనుల జాతర ప్రోగ్రాంలో భాగంగా గ్రామంలో చెట్ల నర్సిములు అనే రైతు పొలంలో మొక్కలు నాటారు.రైతులు గ్రామ ప్రజలు ఈ యొక్క అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.అనంతరం కాంగ్రెస్ పార్టీ యువనాయకుడు జోగి రాజు మాట్లాడుతూ... తెలంగాణ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం గ్రామీణాభివృద్ధి, ఉపాధి కల్పన, పల్లెల్లో మౌలిక వసతుల విస్తరణ లక్ష్యంగా పనుల జాతర కార్యక్రమాన్ని ప్రారంభించిందని ప్రజలకు -ఉపాధి కల్పనతో పాటు గ్రామీణాభివృద్ధి బాటలో ఈ పనుల జాతర కీలక మైలురాయిగా -నిలుస్తుందని తెలిపారు.గ్రామీణ యువకులకు, ఔత్సాహితులకు స్వయం ఉపాధి కింద ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్‌మెంట్, సిగ్రిగేషన్ షెడ్‌లు, కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్‌లు, పశువుల కొట్టాలు, కోళ్ల షెడ్లు, తదితర వ్యాపారాలు ఏర్పాటు చేసుకుని యువత స్వయం ఉపాధి పొందాలని లక్ష్యంతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని అన్నారు.ఈ పనుల జాతర పల్లెల్లో ఉపాధి అవకాశాలను పెంచడమే కాకుండా, జల సంరక్షణ, వ్యవసాయ అభివృద్ధి, జీవన ప్రమాణాల పెరుగుదలకూ దోహదం చేస్తుంది. పల్లెల్లో నిజమైన అభివృద్ధి పండుగ జరగనుందని హర్షం వ్యక్తం చేశారు.ఇట్టి కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ జైనుద్దీన్ పంచాయతీ సెక్రెటరీ స్వరూప మరియు బసంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకుడు నీరటీ సాయికిరణ్ ఉపాధి హామీ సీనియర్ మేటి బి దేవేందర్ బి మాణిక్యప్ప తదితరులు పాల్గొన్నారు.

## పనుల జాతరలో భాగంగా లబ్ధిదారులకుప్రొసీడింగ్స్ అందజేస్తున్న ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి



**కొత్తకోట రూరల్ మేజర్‌న్యూస్:** కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పనుల జాతరలో భాగంగా కొత్తకోట, మదనపురం మండలాల స్వయం ఉపాధికి సంబంధించి లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ లను పంపిణీ చేసిన దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి అనంతరం నాటవెల్లి గ్రామంలో 25 లక్షల నిధులతో యుపిఎస్ పాఠశాల నూతన భవన నిర్మాణం కోసం నిర్వహించిన భూమి పూజ కార్యక్రమంలో పాల్గొని, తదనంతరం పలు అభివృద్ధి కార్యక్రమాలకు నిర్వహించిన భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే జియంఆర్ ఈ కార్యక్రమంలో పాల్గొన్న కొత్తకోట మదనాపురం తాసిల్దార్లు వెంకటేశ్వర్లు, జెకె మోహన్, ఎంపీడీవోలు, మార్కెట్ చైర్మన్ పల్లెపాగ ప్రశాంత్, మండల అధ్యక్షులు బీచ్పల్లి యాదవ్, కాంగ్రెస్ నాయకులు వడ్డే రాములు, చుక్క మహేష్ హనుమాన్ రావ్, మాజీ సర్పంచ్ సత్యం, అంజాద్ అలీ, కరాటే శివ, శ్రీను తదితరులు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## కె.టి దొడ్డి మండలం కస్తూరి గాంధీ బాలికల విద్యాలయంను సందర్శించిన ఎమ్మెల్యే బండ్ల



**కె.టి దొడ్డి మేజర్ న్యూస్:** మండల కేంద్రము పర్యటనలో భాగంగా కస్తూరి గాంధీ బాలికల విద్యాలయంను ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి సందర్శించారు. తరగతి గదిలోని విద్యార్థులు తో మాట్లాడి ఏ విధంగా చదువుకుంటున్నారు ఎలాంటి ఇబ్బందులు సమస్యలు ఏమన్నా ఉన్నాయని అడిగి తెలుసుకోవడం జరిగినది. అదేవిధంగా మధ్యాహ్నం భోజనము ఎమ్మెల్యే స్థానిక సంస్థల కలెక్టర్ విద్యార్థులు తో కలిసి భోజనం చేశారు. అదేవిధంగా విద్యార్థులతో మాట్లాడి భోజనం చేస్తూ భోజనం ఎలా పెడుతున్నారు అనే విషయాన్ని తెలుసుకోవడం జరిగింది. మంచిగా భోజనం రుచికరంగా ఉన్నది ప్రతిరోజు ఇదేవిధంగా విద్యార్థులకు నాణ్యత మైన భోజనము అందించాలని పోషక ఆహారాలతో కూడిన భోజనం అందించాలని ప్రిన్సిపాల్ కి సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ కురువ హనుమంతు మాజీ జడ్పీ చైర్మన్ బండారి భాస్కర్ జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ జంబు రామన్ గౌడు మాజీ ఎంపీపీ విజయ్ మాజీ జెడ్పిటిసి రాజశేఖర్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బల్మూర్ మండలంలో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** అచ్చంపేట నియోజకవర్గం బల్మూర్ మండలం కేంద్రంలో శుక్రవారం ప్రభుత్వం చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలలో టీపీసీసీ ఉపాధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ పాల్గొని ప్రారంభించారు. మండల కేంద్రంలో నూతనంగా నిర్మించినటువంటి ఇందిరమ్మ ఇండ్ల మోడల్ హౌస్ ప్రారంభించారు. అనంతరం మండల కేంద్రంలో ఉన్న కేజీబీవీ పాఠశాల వద్ద నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డును ప్రారంభించారు. బల్మూరు మండలం జమ్మికుంట గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా కేజీబీవీ పాఠశాలలో ఏర్పాటుచేసిన సమావేశంలో టిపిసిసి ఉపాధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ రామకృష్ణ మాట్లాడుతూ బ్రహ్మ ముహూర్తంలో విద్యార్థులు బాగా చదువుకోవాలని, తెల్లవారుజామున నాలుగు గంటలకు బ్రహ్మ ముహూర్తం ఉంటుందని, ఆ సమయంలో విద్యార్థులకు చదువు నేర్పితే బాగా చదువుకుంటారని ఎమ్మెల్యే డాక్టర్ రామకృష్ణ అన్నారు. పాఠశాల ఆవరణలో పరిశుభ్రత పాటించి, విద్యార్థులకు నాణ్యమైన కూడా భోజనం అందించాలని సిబ్బందికి సూచించారు.

# ఇల్లు లేని నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు

### - ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** ప్రతి ఒక్కరికి కూడు. గూడు. గుడ్డ ప్రధాన అవసరం ఇదే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం పేదలందరికీ సంక్షేమ పథకాలు అందిస్తూ ఆత్మగౌరవంతో బ్రతికే విధంగా ముందుకు సాగుతున్నదని.. ఇల్లు లేని నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇంటి నిర్మాణంలో భాగంగా నూతన గృహ నిర్మాణాలను మంజూరు చేస్తున్నామని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో సొంత ఇందిరమ్మ ఇల్లు రేషన్ కార్డు, సన్న బియ్యం లాంటి అనేక పథకాలు పొందుతున్నమని మహిళ హర్షం వ్యక్తం చేసింది. ఖిల్లా గణపురం మండలం సల్కేలాపురం గ్రామంలో శుక్రవారం ఉదయం వనపర్తి శాసనసభ్యులు మేఘారెడ్డి మార్నింగ్‌వాక్ చేపట్టారు ఈ సందర్భంగా ఆయన గ్రామంలోని సమస్యలను గ్రామస్తులు అడిగి తెలుసుకున్నారు ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులతో ఎమ్మెల్యే మాట్లాడారు గత పదేళ్ల కాలంలో ఇందిరమ్మ ఇంటి కోసం రేషన్ కార్డు కోసం ఎన్నో పర్యాయాలు అధికారుల చుట్టూ తిరిగిన, రాజకీయ నాయకుల చుట్టూ తిరిగిన, ఎలాంటి లాభం లేకుండా పోయిందని తీవ్ర ఇబ్బంది ఎదుర్కొన్నమని మహిళలు కన్నీటి కన్నీటి పర్యంతమయ్యారు నేడు ఇందిరమ్మ రాజ్యంలో మా సొంత ఇంటి కల నెరవేరిందని, రేషన్ కార్డులు అందాయని, సన్న బియ్యం ఇంటింటికి వస్తున్నాయని, మహిళలు ఆనందం వ్యక్తం చేశారు మార్నింగ్ వాక్ లో గ్రామంలో పర్యటించిన ఎమ్మెల్యేకు గ్రామస్తులుఅభినందనలు తెలియజేశారు.

# మహిళల పేరిటే సంక్షేమ పథకాలు : ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి



**గండీడ్ మేజర్ న్యూస్:** రాష్ట్రంలో అత్యధిక సంక్షేమ పథకాలను మహిళల పేరిట అమలు చేస్తున్నామని పరిగి ఎమ్మెల్యే, వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి అన్నారు. శుక్రవారం గండీడ్ మండల మహిళా సమైక్య భవనంలో బ్యాంకు ద్వారా మహిళ సంఘాలకు రూ.9.54 కోట్ల రూపాయల రుణాల చెక్కులను అందజేశారు.గండీడ్ మండల కేంద్రంలో అంగన్వాడీ నూతన భవన నిర్మాణం కోసం భూమి పూజ, కప్లాపూర్ గ్రామంలో 20 లక్షల రూపాయలతో నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించారు.జనం పల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవం,వెన్నచేడ్ గ్రామంలో అంగన్వాడీ బిల్డింగ్ నిర్మాణానికి భూమి పూజ, సీసీ రోడ్డు ప్రారంభోత్సవం, సాలార్‌నగర్ గ్రామంలో 20లక్షల రూపాయలతో నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. రుసుంపల్లి గ్రామంలో సిసి రోడ్డును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలనే ఉద్దేశంతో ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను మహిళల పేరిటే అమలు చేస్తున్నామని అన్నారు.ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందే విధంగా అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పని చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జితేందర్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ లక్ష్మీనారాయణ, స్పెషల్ ఆఫీసర్ సంజీవ్ కుమార్, ఎమ్మార్వో మల్లికార్జున్ రావు, ఎంపీడీవో హరిచంద్ర రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి, నాయకులు పుల్లారెడ్డి, ప్రభాకర్ రెడ్డి, వెంకట్ రామ్ రెడ్డి, బాలయ్య,ఆశన్న,వెంకన్న గౌడ్, హరిందర్ రావు,రవీందర్ రెడ్డి,చెన్నప్ప,మోహన్ నాయక్, పులిందర్ రెడ్డి,టీక్య నాయక్ పాల్గొన్నారు.

# పాఠశాల పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి

### - జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశాలు



ఊట్కూర్ మేజర్ న్యూస్ : ఊట్కూర్ మండల పరిధిలోని పెద్దజట్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల పక్కనే చిన్న రేకుల షెడ్‌లో మధ్యాహ్న భోజనం వండుతుండటం చూసి కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. వంటగది అపరిశుభ్రంగా ఉండటంతో హెచ్‌ఎంను నిలదీశారు. పాఠశాలలో దాదాపు 300 మంది విద్యార్థులు ఉండగా, ఇంత చిన్న షెడ్‌లో వంట చేయడం సరికాదని కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే వంటగది, పాఠశాల ఆవరణ శుభ్రం చేయాలని ఆదేశించారు. మెనూ ప్రకారం భోజనం అందించడం లేదని తెలుసుకున్న కలెక్టర్, ఏజెన్సీ నిర్వాహకులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థల వివాదంపై స్పందన వంటగది స్థలం ప్రైవేటు వ్యక్తులకే చెందినదని హెచ్‌ఎం చెప్పగా, గ్రామ పెద్ద ఒకరు ఆ స్థలాన్ని పాఠశాలకు ఇవ్వడానికి యజమాని సిద్ధంగా ఉన్నారని తెలిపారు. దానిపై సర్వే నంబర్ వివరాలు సేకరించాలని కలెక్టర్ ఆదేశించారు. విద్యార్థులతో కలెక్టర్ సంభాషణ ఏడో తరగతి విద్యార్థులతో మాట్లాడుతూ, మధ్యాహ్న భోజనం ఎలా ఉంటుందో అడిగారు. భోజనానికి ముందు చేతులు శుభ్రం చేసుకోవాలని సూచించారు. పదో తరగతి గదిలో విద్యార్థులను కలిసిన కలెక్టర్, ఎఫ్‌ఏ-1 పరీక్ష ఎలా రాశారని అడిగారు. ఎక్కువ మంది విద్యార్థులు ఇంగ్లీష్ కఠినంగా ఉందని చెప్పడంతో, ఇంగ్లీష్ బోధనను మెరుగుపరచాలని హెచ్‌ఎంను ఆదేశించారు. ఫలితాలపై సూచనలు గతేడాది శిరీషా అనే విద్యార్థిని 560 మార్కులతో మండల టాపర్‌గా, జిల్లాలో రెండో స్థానంలో నిలిచిందని ఉపాధ్యాయులు తెలిపారు. పండగల పేరుతో ఎక్కువ సెలవులు పెట్టవద్దని, వచ్చే నెల నుంచి ప్రత్యేక తరగతులకు హాజరవ్వాలని విద్యార్థులకు సూచించారు.

## విద్యార్థులకు గురుకుల, నవోదయ పుస్తకాల పంపిణీ



**పెద్దమందడి మేజర్‌న్యూస్:** సిపిఎస్ పెద్దమందడి పాఠశాలలో కీ.శే అయ్యపు రెడ్డి జ్ఞాపకార్థం 4వ మరియు 5వ తరగతి విద్యార్థులకు 35 గురుకుల మరియు నవోదయ పుస్తకాలు అందజేత. అడిగిన వెంటనే స్పందించి స్వర్గీయ కీ.శే అయ్యపు రెడ్డి జ్ఞాపకార్థం వారి కుమారుడు ప్రసన్న కుమార్ రెడ్డి మరియు కుటుంబ సభ్యులందరూ కలిసి 4వ మరియు 5వ తరగతి విద్యార్థులకు 31 గురుకుల మరియు 4 నవోదయ ఎంట్రన్స్ ప్రిపరేషన్ గైడులను స్థానిక పెద్దమందడి ఎస్ ఐ శివకుమార్, మండల విద్యాధికారి మంజులత మేడం మరియు కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు శాంతన్న చేతుల మీదుగా ఇప్పించడం జరిగింది. కష్టపడి చదివి గురుకులాలలో సీటు సంపాదించి తల్లిదండ్రులకు మరియు గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులను కోరడం జరిగింది. వారికి మా పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థుల పక్షాన కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాము.

విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

మహబూబ్‌నగర్ జిల్లా :
హన్వాడ, భూత్పూర్, కౌకుంట్ల, మిడ్జిల్, జడ్చర్ల
వనపర్తి జిల్లా : వనపర్తి, రూరల్, కొత్తకోట, అమరచింత, పాన్‌గల్, ఖిల్లఘణపురం,
నాగర్‌కర్నూల్ జిల్లా : బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, తాడూరు, తిమ్మాజిపేట, అమ్రాబాద్

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757